కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 1 మే 2025
సంపుటి: 15, సంచిక: 24, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



## సీఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు

అభినందనలు తెలిపిన మాజీ సీఎస్ శాంతి కుమారి

2

## పీఓకే స్వాధీనమే సమస్యకు పరిష్కారం




పీఓకే ఎప్పటికీ భారత్‌దే అన్న బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్

2

# దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోనే కులగణన

**కుల గణన పేరుతో లోప భూయిష్టంగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సర్వేలు**




ప్రధాని నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం

- జనాభా లెక్కల పక్రియలో కుల గణనను చేరుస్తూ తీర్మానం
- కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తుంది
- ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు, కోవిడ్ కారణంగా వాయిదా
- సరిహద్దుల్లో ఉద్రిక్తతతో పాటు పలు అంశాలపై చర్చ
- కేంద్ర కేబినేట్ నిర్ణయాన్ని వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ ఏప్రిల్ 30(నిఘా న్యూస్): దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాలలో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడిరచారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీని సూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడిరచారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించా యన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల పక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా ..మిగతా 2లో



## కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

**కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం**

**కేంద్రానికి సీఎం రేవంత్ కృతజ్ఞతలు**

హైదరాబాద్ ఏప్రిల్ 30(నిఘా న్యూస్): కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబినెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగనణ చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు దిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.దేశం అనుసరిస్తోందని ..మిగతా 2లో



## కర్రెగుట్టపై జాతీయ జెండా ఎగురేసిన జవాన్లు

**పదివేల మంది సాయుధ బలగాలతో ఆపరేషన్**

**కర్రెగుట్టపై పట్టును సాధించడంతో ఆపరేషన్ కగార్ సక్సెస్**

ములుగు ఏప్రిల్ 30(నిఘా న్యూస్): తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలోని కర్రెగుట్టల్లో మావోయిస్టు నేతలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన ఆపరేషన్ 9వ రోజుకు చేరుకుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా కర్రెగుట్టలను భద్రతాబలగాలు తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి. కర్రెగుట్టపై పూర్తి పట్టును సాధించడంతో ఆపరేషన్ కగార్ సక్సెస్ అయింది. 10 వేలకు పైగా సాయుధ బలగాలలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. వేల అడుగుల ఎత్తులోని కర్రెగుట్టల్లో శిఖరం వరకు చేరుకున్న బలగాలు బుధవారం జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ కనిపించాయి. సీఆర్‌పీఎఫ్ నేతృత్వంలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన డీఆర్‌జీ, బస్తర్ ఫైటర్స్, కోబ్రా బలగాలు పెద్ద సంఖ్యలో తెలంగాణ సరిహద్దులోని కొత్తపల్లి నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని పూజారి కాంకేరు, నంబి, గల్‌గం, నడిపల్లిల్లో పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపడుతున్నాయి. ఈ ఆపరేషన్ నేరుగా ఐబీ చీఫ్ రాయపూర్ నుంచి పర్యవేక్షించారు. ఇప్పటికే కర్రెగుట్టను పోలీసు భద్రతా బలగాలు అష్టదిగ్బంధనం చేసి ఆ ఏరియాల్లో మావోయిస్టులు అమర్చిన 150కు పైగా ఐఈడీలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఆపరేషన్ తో పాత టీమ్ ను వెనక్కి రప్పించి, రంగంలోకి కొత్త టీమ్‌ను పంపిస్తున్నారు.



## అప్పన్న చందనోత్సవంలో అపశృతి

**గోడకూలి ఏడుగురు భక్తుల మృతి**

**నిజరూప దర్శనం కోసం వచ్చి మృత్యువాత**

**భారీ వర్షంతో తడిసిన గోడ కూలడంతో ప్రమాదం**

**సహాయ కచర్యలను పర్యవేక్షించిన మంత్రులు**

విశాఖపట్నం ఏప్రిల్ 30(నిఘా న్యూస్): సింహాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి చోటుచేసుకుంది. రూ. 300 టికెట్ కౌంటర్ దగ్గర గాలి, వానకు గోడ కూలిపోయింది.ఈ ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 10 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో ముగ్గురు ..మిగతా 2లో

## చంద్రబాబే అసలైన దోషి

**చందనోత్సవ ఏర్పాట్లలో ఘోర వైఫల్యం**

**కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి**

**ఇవ్వకుంటే మిగిలిన మొత్తాన్ని మా ప్రభుత్వం వచ్చినంక ఇస్తుందన్న జగన్**

2

## నెల్లూరులో ఇంట్లోకి దూసుకెళ్లిన కారు

**గృహస్థుతో పాటు ఐదుగురు మెడికోల మృతి**



నెల్లూరు ఏప్రిల్ 30(నిఘా న్యూస్): నెల్లూరు జిల్లా కోవూరు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారు బీభత్సం సృష్టించిన ఘటనలో ఆరుగురు మృతి చెందారు. పొతిరెడ్డిపాలెం వద్ద ఓ ఇంట్లోకి కారు దూసుకెళ్లడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ముంబయి జాతీయ రహదారిపై ఉన్న పెట్రోల్‌బంకు వద్దకు రాగానే అదుపుతప్పిన కారు ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ ఇంట్లో నివసిస్తున్న వెంకట రమణయ్య (50) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు వైద్య విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. తరవాత వారు చికిత్స పొందుతూ మృతి చెందారు. వీరంతా ..మిగతా 2లో



2

## ఆర్టీసీ సమస్యలపై... చర్చించుకుందాం రండి

**సంబంధిత మంత్రిగా ఇప్పటివరకు ఎవరు నాతో మాట్లాడలేదు**

**లేబర్ కమిషనర్ ను కలిసి సమ్మె నోటీసు ఇవ్వడం తగదు**

**లాభాల బాట పట్టిన ఆర్టీసీలో సమ్మె సరికాదు**

**రవాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



## బంకర్‌లో దాక్కున్న ఉగ్రవాది హాఫీజ్ సయీద్

**భారీగా భద్రత కల్పించిన పాక్ ప్రభుత్వం**

ఇస్లామాబాద్ ఏప్రిల్ 30(నిఘా న్యూస్): భారత మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, లష్కరే తోయిబా చీఫ్, ముంబై దాడుల సూత్రధారి హఫీజ్ సయీద్‌కి పాకిస్తాన్ భారీ ఎత్తున భద్రత కల్పిస్తోంది. తన ఇంట్లోనే ఉన్న బంకర్లో అతను దాక్కున్నాడు. అతనికి ప్రభుత్వం కూడా భారీగా భద్రత కల్పించింది. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిరది లష్కరే ప్రాక్సీ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాదులే అని తేలింది. . పహల్గామ్ దాడి తర్వాత భారత టార్గెట్‌లో ఖచ్చితంగా హాఫీజ్ సయీద్ ఉన్నాడని తెలిసి ..మిగతా 2లో



## రెండు రోజుల్లో... మూడు రాష్ట్రాల్లో ప్రధాని పర్యటన

**ముంబై, కేరళ, ఏపీల్లో బిజీబిజీగా కార్యక్రమాలు**

**ఏపీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

న్యూఢిల్లీ ఏప్రిల్ 30(నిఘా న్యూస్): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. మే 1,2 తేదీల్లో మహారాష్ట్ర, కేరళ, ఆంధ్ర ప్రదేశ్‌లలో ప్రధాని పర్యటించనున్నారు. ముంబైలో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను ..మిగతా 2లో

## సైబర్ క్రైమ్ వింగ్ మరింత బలోపేతం



నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణ

రెండు అదనపు లా అండ్ ఆర్డర్ జోన్‌ల ఏర్పాటు

పలు పోలీస్ స్టేషన్ల పేర్లు మార్పు

వివరాలు వెల్లడించిన సీపీ సీవీ ఆనంద్

2

## నా పేరు ఎత్తే ధైర్యం.. కేసీఆర్‌కు లేదు

**ఫామ్ హౌస్‌లో పడుకుంటోళ్లకు ప్రతిపక్ష హోదా ఎందుకు**

**తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్**

**ఏం చేస్తున్నమో లేదో సభకు వస్తే కదా తెలిసేది**

**ఫామ్ హౌస్‌లోనే కేసీఆర్ చరిత్ర సమాప్తం**

**కేసీఆర్ విమర్శలను తిప్పికొట్టిన సీఎం రేవంత్**



2

# నా పేరు ఎత్తే ధైర్యం.. కేసీఆర్‌కు లేదు



హైదరాబాద్ ఏప్రిల్ 30(నిఘా న్యూస్): భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయలేదన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏవైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు న్నారు. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను, పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం. మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు. అధికారంలో ఉంటే చెలాయిస్తాం లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీరు సభకు రారు, కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది. మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు. విద్వేష పూరిత ప్రసంగం చేసి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచుకోలేదా, దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని సీఎం మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం, వివక్షణ ఉ ండాలి కదా. ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి, మీరు తెలంగాణ ఇస్తే ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.



## అప్పన్న చందనోత్సవంలో అపశృతి

మొదటి పేజీ తరువాయి...

మహిళలు ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. సంఘటన ప్రదేశానికి చేరుకున్న సహాయక సిబ్బంది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించారు. వెంటనే మృతదేహాలను కేజీహెచ్ ఆస్పత్రికి తరలిస్తున్నారు. సింహాచలం చందనోత్సవం వేళ భారీ వర్షం కురియడంతో గోడ కూలింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. ప్రసాదం స్కీం కింద అక్కడ గోడ నిర్మించారు. అక్కడ అభివృద్ధి పనులు చేస్తున్నారు. అందులో భాగంగా గోడ కట్టారు. ఆ గోడ పక్కనుంచే రూ. 300 వందల టిక్కెట్ లైన్ ఉంది. బుధవారం తెల్లవారుజాము 2:30 గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో గోడ కూలింది. ఆ ప్రక్క నుంచి క్యూ లైన్ నుంచి వెళుతున్న భక్తులపై గోడ పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మృతి చెందినట్టు సమాచారం. క్షతగాత్రుల తరలింపుకు 17 అంబులెన్సులు ఏర్పాటు చేశారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఇప్పటికే భారీ ఎత్తున సింహగిరికి పోటెత్తారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరుచేశారు. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వరకు ప్రొటోకాల్, అంతరాలయ దర్శనాలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది.

## రెండు రోజుల్లో... మూడు రాష్ట్రాల్లో ప్రధాని పర్యటన

మొదటి పేజీ తరువాయి...

పీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 దేశాలకు చెందిన మంత్రుల భాగస్వామ్యంతో గ్లోబల్ మీడియా డైలాగ్ సదస్సు జరుగుతుంది. అలాగే కేరళలో అంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవును ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇది భారతదేశపు మొట్టమొదటి పూర్తిస్థాయి కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతిలో 58 వేల కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఏపీ బహుళ రోడ్డు , రైలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. మే 2న ఏపీలో పర్యటించనున్న ప్రధాని మోదీ. రాజధాని అమరావతిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. హైకోర్ట్, సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాలతో పాటు- న్యాయమూర్తుల నివాస సముదాయాలకు పీఎం శంకుస్థాపన చేస్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల గృహ సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. రాజధాని ప్రాజెక్టులతో పాటు పెద్ద ఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు మోదీ. డీఆర్‌డీవో, డీపీఐఐటీ-, ఎన్‌హెచ్‌ఐ, రైల్వేస్‌కు సంబంధించి రూ.57,962 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. నాగాయలంకలో దాదాపు రూ.1,500 కోట్లతో నిర్మించే మిసైల్ టెస్ట్ రేంజ్ కు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన వైజాగ్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్మించే యూనిటీ-మాల్‌కు శంకుస్థాపన రూ.293 కోట్లతో గుంతకల్ వెస్ట్ నుంచి మల్లప్ప గేట్ వరకు చేపట్టిన రైల్వే ప్రాజక్టుకు శంకుస్థాపన చేస్తారు. ఇవి కాకుండా రూ. 3176 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు కూడా అమరావతి వేదికగా వర్చ్యువల్ పద్ధతిలో శంకుస్థాపనలు చేస్తారు. అలాగే రూ.3680 కోట్ల విలవైన పలు నేషనల్ హైవే పనులను ప్రారంభించనున్నారు. రూ.254 కోట్లతో పూర్తి చేసిన ఖాజీపేట - విజయవాడ 3వ లైన్, గుంటూరు గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన బుగ్గనపల్లి, కేయూఎఫ్ పాణ్యం లైన్‌లను ప్రధాని ప్రారంభించనున్నారు. మొత్తం రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ప్రధాని మోదీ చేయనున్నారు. ఎపి పర్యటనకు సంబంధించి భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రధాని రాకకోసం అమరావతి ముస్తాబు అవుతోంది.

## పీఓకే స్వాధీనమే సమస్యకు పరిష్కారం

న్యూఢిల్లీ ఏప్రిల్ 30(నిఘా న్యూస్): పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసకోవడమే కాశ్మీర్ సమస్యకు పరిష్కారమని భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్ అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే, భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు. పీఓకే ఎప్పటికీ భారత్‌దే అని మేఘనాథ్ దేశాయ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడిని దేశ ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై తాజాగా భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్ స్పందించారు. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలా క్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేశారు. కశ్మీర్ వివాదంలో ఈ ఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తాను నమ్ముతున్నానని అన్నారు. కశ్మీర్‌లో ఉన్న సమస్యల్ని శాశ్వతంగా పరిష్కరిస్తానని ప్రధాని ఇప్పటికే పలుమార్లు చెప్పారని గుర్తు చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేరస్థులకు కఠిన శిక్ష విధించాలని తాము భారత్‌ను కోరుతున్నట్లు- బ్రిటన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొంది. ఉగ్రవాద నిర్మూలనలో న్యూఢిల్లీకి తాము ఎప్పటికీ అండగా ఉంటామని తెలిపింది. పహల్గాం ఘటనకు వ్యతిరేకంగా ఇటీవల లండన్‌లో భారతీయులు నిరసన చేపడుతున్న సమయంలో అక్కడి పాకిస్థాన్ హైకమిషన్ అధికారి వారిని బెదిరిస్తున్నట్లు ఉన్న వీడియో తమను ఆందోళనకు గురి చేసిందని తెలిపింది. దీనిపై విచారణ జరుపుతున్నామని వెల్లడిరచింది. ఇరుదేశాలతో తమకు సత్సంబంధాలు ఉన్నందున వారి మధ్య ఉద్రిక్తతలు చెలరేగాలని తాము కోరుకోవట్లేదని పేర్కొంది. కశ్మీర్ ప్రజల నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకొని వారు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడాన్ని భారత్-పాక్ తమ బాధ్యతగా భావించాలని సూచించింది.

## ఆర్టీసీ సమస్యలపై... చర్చించుకుందాం రండి

హైదరాబాద్ ఏప్రిల్ 30(నిఘా న్యూస్): ఆర్టీసీ సమ్మె నోటిసుపై స్పందించిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమ్మె నిర్ణయంపై పునరాలోచించాలని అన్నారు. మే 7నుంచి తెలంగాణ ఆర్టీసీ సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చామని ప్రస్తుతం సమ్మె చేయాల్సిన పరిస్థితిలో ఆర్టీసీ లేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిరదని, ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం, ఆర్టీసీ పరిరక్షణ అంశాలపై కట్టుబడి ఉన్నామని అన్నారు. గత పదేళ్ళలో ఆర్టీసీలో పెండిరగ్ పీఎఫ్ బకాయిలను తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. సమ్మెపై ఇప్పటివరకు శాఖ మంత్రిగా తనను ఎవరూ కలవలేదని డైరెక్ట్ గా లేబర్ కమిషన్ ను కలిసి నోటీస్ అందజేశారని అన్నారు. ఉద్యమకారుడిగా తనకు ఆర్టీసీతో ప్రత్యేక అనుబంధం ఉందని, ఆర్టీసీ కార్మికులతో సమాలోచనలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు పొన్నం ప్రభాకర్. సమ్మెకు పోవడం వల్ల ఇబ్బందులు వస్తాయని ఆర్టీసీ రెండు ప్రధాన అంశాలు ముఖ్యమంత్రి నోటీసులో ఉన్నాయని, వాటిని కూర్చొని మాట్లాడుకుంటామని అన్నారు.

## బంకర్‌లో దాక్కున్న ఉగ్రవాది హాఫీజ్ సయీద్

మొదటి పేజీ తరువాయి...

పాకిస్తాన్ ప్రభుత్వం, ఐఎస్ఐ అతడికి హై లెవల్ సెక్యూరిటీని కల్పించినట్లు- తెలుస్తోంది. పాకిస్తాన్ పంజాబ్ రాజధాని లాహోర్‌లోని జన సాంద్రత ఎక్కువగా ఉండే ఒక ఏరియాలో హాఫీజ్ సయీద్ నివసిస్తున్నాడు. సాధారణంగా, ఉగ్రవాదులు మారుమూల ప్రాంతాల్లో ఉంటారు. అయితే, హాఫీజ్ సయీద్ మాత్రం బిజీ ఏరియాలో నివసిస్తున్నాడు. అతడి నివాసంలో మసీదు, మదర్సా ఉన్నాయి. అతడి కోసం ఒక ప్రైవేట్ పార్కు కూడా ఉన్నట్లు- నిఘా వర్గాలు గుర్తించాయి. పాకిస్తాన్ ప్రభుత్వ భద్రతలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అత్యంత విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు. హాఫీస్ సయీద్ ఉంటున్న భవనం కింద బంకర్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు హాఫీజ్ సయీద్ జైలు ఉ న్నాడని పాకిస్తాన్ బుకాయిస్తూ వస్తోంది. కానీ, అతను మాత్రం దర్జాగా అతడి నివాసం నుంచే ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు.

## దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోనే కులగణన

మొదటి పేజీ తరువాయి...

దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడిరచారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కులగణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోప భూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ, కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ,గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

## నెల్లూరులో ఇంట్లోకి దూసుకెళ్లిన కారు

మొదటి పేజీ తరువాయి...

నారాయణ వైద్యకళాశాల విద్యార్థులని తెలిసింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. బుచ్చిరెడ్డి పాలెంలో తమ స్నేహితుడి సోదరి నిశ్చితార్థానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. దీంతో స్థానికులు పోలీసులు, 108 వాహనానికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను నెల్లూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. నెల్లూరులో చికిత్స పొందుతూ ఐదుగురు వైద్య విద్యార్థులు సైతం ప్రాణాలు కోల్పోయారు. మృతులను అభిషేక్ రాజ్ (అనంతపురం జిల్లా), జీవన్ చంద్రారెడ్డి (నెల్లూరు), యజ్ఞేశ్ (ప్రకాశం), నరేష్ నాయక్ (అనంతపురం), అభిశశి పురుషోత్తం( తిరుపతి), మరో విద్యార్థి నవనీత్ శంకర్ (కడ) ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. వీరంతా నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాలలో మెడిసిన్ సెకండ్ ఇయర్ చదువుతున్నట్లు సమాచారం. నెల్లూరు జిల్లాలో కారు ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఐదుగురు వైద్య విద్యార్థులు, మరో వ్యక్తి మరణించడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.



## కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

మొదటి పేజీ తరువాయి...

మరోసారి రుజువైందని అన్నారు.కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం పై తాజాగా స్పందించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కులగలను చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, భారత్ జోడో యాత్రలో చెప్పిన మాట ప్రకారం కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేశామని, ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ విజన్ అమలులోకి వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ నిర్ణయాన్ని దేశం అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందని, కులగణన చేయాలని కేంద్ర నిర్ణయించడానికి స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. ఈ విషయమై సీఎం ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జాతీయ జనగణన లో కుల గణన చేర్చడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగి చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి పంపింది. కేంద్ర ప్రభుత్వం బీసీ లకు తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశామని పొన్నం తెలిపారు. కులగణన చేసి తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని, ఇప్పుడే కేంద్ర ప్రభుత్వ జన గణన ద్వారా జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని ప్రకటించింది. ఇది తెలంగాణ ప్రభుత్వ, ప్రజల విజయమని ఆయన అన్నారు. 1931లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగిందని, ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం సహకరించిన ముఖ్యమంత్రికి ,ఉప ముఖ్యమంత్రికి సహచర మంత్రులకు, పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయం ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలని, రాబోయే జనగణనలో కుల గణన చేస్తామని చెప్పడం బలహీన వర్గాల మంత్రిగా మీకు అభినందనలు కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు.

## సీఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు

హైదరాబాద్ ఏప్రిల్ 30(నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

## చంద్రబాబే అసలైన దోషి



విశాఖపట్నం ఏప్రిల్ 30(నిఘా న్యూస్): విశాఖ జిల్లా సింహాచలం ఘటనలో మృతుల కుటుంబాలను వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరామర్శించారు. మధురవాడలోని చంద్రవరంకు చెందిన ఒకే కుటుంబంలో నలుగురు మృతిచెందడం విషాదాన్ని నింపింది. ఆ కుటుంబాన్ని పరామర్శించి మృత దేహాలకు శ్రద్ధాంజలి ఘటించిన జగన్. ఈ ఘటన దురదృష్టకరం అన్నారు. అయితే, సింహాచలం ఘటనకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కారణం అని విమర్శించారు. ఆరు రోజుల కిందట గోడ నిర్మాణం చేపట్టి రెండు రోజుల కిందట పూర్తి చేశారు. చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో చంద్రబాబుకు తెలియదా చందనోత్సవానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలని చంద్రబాబుకు తెలియదా అని నిలదీశారు. సీఎం చంద్రబాబు నిర్లక్ష్యం కారణంగా ఏడుగురిని బలిగొన్నారని మండిపడ్డారు. నాడు తిరుపతిలో వైకుంఠ ఏకాదశి ఘటన, నేడు విశాఖలో సింహాచలం ఘటన భక్తుల ప్రాణాలు బలిగొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనలు జరిగిన తర్వాత కమిషన్ వేస్తానంటారు. కానీ, ఎవరిపైన చర్యలు ఉండవు. ఎందుకంటే చంద్రబాబే దోషి కనుక అన్నారు. ఘటన జరిగే ముందు ఉ ద్యోగాలు ఊడతాయని అధికారులు భయం ఉండాలి. చంద్రబాబు తీసుకునేవి కంటి తుడుపు చర్యలు కనుక ఎవరికీ భయం లేదన్న వైఎస్ జగన్. చందనోత్సవం జరిగే ప్రతిసారి వర్షం పడడం ఆనవాయితీ. వర్షం వస్తుందని తెలిసినా గోడ పక్కన భక్తులను ఎందుకు నిలబెట్టారని ప్రశ్నించారు. చందనోత్సవం కోసం వేసిన మంత్రుల కమిటీ ఏం చేస్తుంది. సింహాచలం ఘటన ప్రభుత్వ తప్పిదమే అన్నారు. ప్రభుత్వం బాధ్యత వహించి కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి. లేకపోతే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత కోటి రూపాయలకు మిగిలిన మొత్తాన్ని మేం ఇస్తాం అంటూ మృతుల కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## సైబర్ క్రైమ్ వింగ్ మరింత బలోపేతం

హైదరాబాద్ ఏప్రిల్ 30(నిఘా న్యూస్): హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణలో భాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొత్త నిర్ణయాలు, వాటి వివరాలను నగర పోలీస్ కమిషన్ సివి ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ ను 35 సంవత్సరాల తర్వాత పోలీసు పునః వ్యవస్థీకరణ చేయడానికి ఉత్తర్వులు చేసారు. ఈ క్రమంలో పలువురు సిఐలను భారీగా బదిలీ చేశారు. కొత్త ఉ త్తర్వుల ప్రకారం రెండు అదనపు లా అండ్ ఆర్డర్ జోన్‌లు (సౌత్ ఈస్ట్,సౌత్ వెస్ట్), 11 కొత్త లా అండ్ ఆర్డర్ డివిజన్‌లు, ఒకటి అదనపు ట్రాఫిక్ జోన్ (ట్రాఫిక్ 3), మరో 11 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లు (మొత్తం 71), 13 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు (మొత్తం 31) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే నగరంలో ఉన్న 7 జోన్‌లకు 7 మహిళా పోలీస్ స్టేషన్‌లతో మహిళా భద్రతా విభాగం, ప్రత్యేక సైబర్ క్రైమ్ యూనిట్, ఐటీ- వింగ్, నార్కోటిక్స్ వింగ్ ఏర్పాటు చేసారు. ఈ మార్పుల కోసం అదనంగా 1200 మంది సిబ్బందిని మంజూరు చేసారు. గత రెండు సంవత్సరాలుగా, పోలీసు స్టేషన్ హద్దులపై అలాగే కొత్త పోలీస్ స్టేషన్‌లకు వెళ్లడంలో ఎదురవుతున్న సమస్యలపై ప్రజల నుండి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. ట్రాఫిక్ పోలీసులకు, లా అండ్ ఆర్డర్ పోలీసులకు కొన్ని ప్రాంతాలలో అధికార పరిధిపై గందరగోళం ఉండటం, సైబర్ క్రైమ్ వింగ్‌ను మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఉందని చర్చించి నివేదించడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం పై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా మొత్తం హైదారాబాదు సిటీ పోలీసుకు మంజూరైన



17,020 మంది సిబ్బందిని అంతర్గత సర్దుబాటు, పునః కేటాయింపులు మార్పులతో ప్రతి పాదనలు ప్రభుత్వానికి పంపారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మార్పుల వలన రాబోయే పదేళ్ల వరకు హైదరాబాద్ నగర పోలీసులు బాగా పనిచేయటానికి అనుకూలంగా ఉ ంటుందని సిపి తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు పరిధిలో 72వ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌గా టోలిచౌకి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసారు. ఇంతకు ముందు ఉన్న ఫిల్మ్‌నగర్ పిఎస్, మెహదీపట్నం పిఎస్ , గోల్కొండ పిఎస్ పరిధిలో ఉన్న కొన్ని ప్రాంతాలను ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకువచ్చారు. స్థానిక ప్రజలు తొందరగా గుర్తు పట్టడానికి వారికి అనువుగా ఒకటి లా అండ్ ఆర్డర్ డివిజన్ పేరు, మూడు లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లకు స్థానికంగా ప్రసిద్ధి చెందిన అలాగే స్థానిక సూచనలను ప్రతిబింబించేలా పేర్లు మార్చారు. గోల్కొండ డివిజన్‌ను ఇప్పుడు టోలిచౌకి డివిజన్ గాను, సెక్రటేరియట్ పిఎస్‌ను లేక్ పిఎస్‌గా ను, హుమాయున్ నగర్ పిఎస్‌ను మెహదీపట్నం పిఎస్ గాను, షాహినాయత్ గంజ్ పిఎస్‌ను గోషామహల్ పిఎస్‌గా పేరు మార్చారు. లా అండ్ ఆర్డర్ డివిజన్ల ప్రకారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల హద్దులు ఉండాలని ప్రస్తుతము ఉన్న మారేడ్‌పల్లి, బోయిన్‌పల్లి, నారాయణగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను తీసేశారు. ఆగాగే ప్రస్తుతం ఉన్న లా ఆండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్ల పరిధి ప్రకారం వాటికి సంబంధించిన ఏరియాల్లో పనిచేయడానికి ట్రాఫిక్ నాంపల్లి పీఎస్, ట్రాఫిక్ అంబర్‌పేట్ పీఎస్, ట్రాఫిక్ లంగర్ హౌస్ పీఎస్, ట్రాఫిక్ బహదూర్‌పుర పీఎస్, ట్రాఫిక్ నల్లకుంట పీఎస్‌ల పేర్లు మార్చి ట్రాఫిక్ గాంధీ నగర్ పీఎస్, ట్రాఫిక్ ఉస్మానియా యూనివర్సిటీ పీఎస్, ట్రాఫిక్ కుల్సుంపుర పీఎస్, ట్రాఫిక్ ఛత్రినాకా పీఎస్, ట్రాఫిక్ సైదాబాద్ పీఎస్ లుగా పేర్లు మార్చారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏర్పాటు చేసారు. ఇందుకోసం ఒక ఇన్స్పెక్టర్, 8 సిబ్బంది ఏర్పాటు చేయగా, జువెనైల్ బ్యూరో యూనిట్ కు ఒక ఇన్స్పెక్టర్ తో 7 మంది సిబ్బంది ఉ ంటారని తెలిపారు.


## కంప్యూటర్ ఆపరేటర్ గా భాను ప్రసాద్

### నియామక పత్రం అందజేసిన సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి



**ముస్తాబాద్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన జెల్ల లింగయ్య ముస్తాబాద్ సెస్ లో లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తూ గత ఎనిమిది నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అతని కుమారుడైన జెల్ల భాను ప్రసాద్ కు ఉద్యోగ అవకాశం కల్పిస్తూ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి చొరవతో సెస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ ఆపరేటర్ గా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ సెస్ లో నిర్వహిస్తూ మా కుటుంబానికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అండగా ఉండే మా నాన్నను కోల్పోవడంతో బాధలో ఉన్న నాకు ఉద్యోగ అవకాశం కల్పించి సహకరించిన సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఏ ఈ విష్ణు తేజ అలాగే మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి గ్రామ మాజీ సర్పంచులు గాడిచర్ల దేవయ్య, తాడేపు జ్యోతి ఎల్లం, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు, మాజీ ఏఎంసి డైరెక్టర్ మాచేటి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అక్రమాలకు తావు లేదు



**ముస్తాబాద్, ఏప్రిల్ 30(నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పాదదర్శకంగా ఇండ్ల జాబితా తయారు చేసినట్లు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మామిండ్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకుడు గ్రామంలో తమ ఉనికి కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ కమిటీలు వేసి పార్టీ ఆదేశానుసారంగా గ్రామంలోని ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి ప్రభుత్వ అధికారులతో పాటుగా వీరికి బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి చొరవతో గ్రామానికి 24 ఇండ్లను మంజూరు చేయించారని కొనియాడారు. ఇకపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు.

## అవుకు రిజర్వాయర్ ను పరిశీలించిన ఎంపీ శబరి



**బనగానపల్లె, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలంలోని అవుకు రిజర్వాయర్ ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం పరిశీలించారు. అవుకు రిజర్వాయర్ ఇరిగేషన్ జె ఈ జయప్రకాశ్ రెడ్డిని అవుకు రిజర్వాయర్ ప్రస్తుత పరిస్థితిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అడిగి తెలుసుకున్నారు. పాత మూడు తూములలో రెండు బ్లాక్ చేయగా ఒక తూము నుంచి నీరు లీకేజి అవుతుందని, రిజర్వాయర్ నిర్మాణం కేపాజిటి పెరగడంతో కొంత ఎత్తులో రెండు కొత్త తూములు ఏర్పాటు చేయడం జరిగిందని, రిజర్వాయర్ లోపల మట్టి కట్ట రాతి రివిట్ మెంట్ కొంత కుంగిందని వాటి మరమ్మతులకు ప్రభుత్వానికి నివేదిక పంపామని, అనుమతి రాగానే మరమ్మత్తు పనులు చెప్పడతామని ఇరిగేషన్ అధికారులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వివరించారు. అవుకు రిజర్వాయర్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లుతానని ఎంపీ శబరి చెప్పారు.

## నూతన జంటను ఆశీర్వదించిన ఎంపీ శబరి



**బనగానపల్లె, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం కొండమ నాయునిపల్లె మజార మున్నెప్పనాయక్ తాండాలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం పర్యటించారు. మారుమూల గ్రామమైన మున్నెప్పనాయక్ తాండాలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పర్యటించి గ్రామస్థులతో, సుగాలి మహిళలతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలు పరిష్కరిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. అదే గ్రామంలో రాయలసీమ ఉద్యమ యువనాయకులు సీమ కృష్ణ సోదరుడు వెంకటేష్ నాయక్, భాగ్యలక్ష్మీబాయిల వివాహంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వాదించారు. చాంపావత్ వారి వివాహ వేడుకల్లో పాల్గొని గ్రామస్థులతో ఎంపీ బైరెడ్డి శబరి ఆప్యాయతగా పలకరించి వారి విన్నపాలు విన్నారు.

# రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యం

### భూ భారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** యాదిగిరి గుట్ట మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజల నిర్వహించి భూ భారతి చట్టం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడమే భూ భారతి లక్ష్యమని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతిపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని భూభారతి చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భూభారతి చట్టం రైతులకు చట్టం భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టం అన్నారు ప్రతి వ్యక్తి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదార్ ని చెప్పారు. భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వ భూదాన్ అసైన్డ్ దేవాదాయ భూములను ఎవరైనా పట్టా చేసుకుంటే వాటిని రద్దు చేసేలా సిసిఎల్ఏ కి అధికారాలు ఉంటాయన్న కొత్త చట్టంలో వ్యవస్థ తెచ్చామని ఎవరు భూమి అయినా వేరే వాళ్ళ తప్పుగా నమోదైతే ఎమ్మార్వో ఆర్డీవో జెసి, కలెక్టర్ ఆపిల్ చేసుకొని పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోని అందుతాయి అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసే రైతులకు ప్రజలకు అన్ని సేవలు అందించేలా ఉపయోగపడతాయన్నారు. ధరణి వల్ల రైతులు భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఆరు ఓఆర్ చట్టం భూ భారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు. ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగిన సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని రైతులు పేదలు, కోట్ల చుట్టూ తిరగాల్సిన వచ్చేదని అన్నారు. ధరణి అన్నదమ్ములు కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు పెట్టిందని విమర్శించారు. ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం మొత్తం పారదర్శంగా ఉంటుందని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి,యాదగిరిగుట్ట ఎంఆర్ఓ దేవిశ, డి టి ఓ సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంగారపు, బిక్షపతి గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హేమేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో అనుమతులు లేని జూనియర్ కళాశాలలు

- డి ఐ ఈ ఓ గోపాల్ కి ఫిర్యాదు చేసిన
- స్వేరో స్టూడెంట్స్ యూనియన్
- హనుమకొండ జిల్లా అధ్యక్షులు

ఎల్తూరి సాయికుమార్




**వరంగల్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** హనుమకొండలో అనుమతులు లేని జూనియర్ కళాశాలను విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆరోపించింది. ఈ సందర్భంగా స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ హనుమకొండ నగరంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా జూనియర్ కళాశాలను నడిపిస్తున్న చైర్మన్‌ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఇటు ప్రభుత్వాన్ని కూడా మోసం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ కనీస మౌలిక సదుపాయాలు లేకుండా కాలేజ్ స్ట్రక్చర్ లేకుండా నడిపించడమే కాకుండా జేఈఈ మెయిన్స్ పేరిట లక్షల రూపాయలు విద్యార్థుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్న కళాశాలల చైర్మన్లు. పర్మిషన్ ఉన్న బ్రాంచ్ వద్ద అడ్మిషన్ చేర్చుకొని క్లాసులు చెప్పకుండా విచ్చలవిడిగా అద్దె భవనాలు తీసుకొని కళాశాలలను నడిపించడం జరుగుతుంది. ప్రమాదవశాత్తు అక్కడ ఏదైనా జరగరానిది జరిగితే విద్యార్థుల బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నించారు. జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డీ ఐ ఈ ఓ స్పందించి తక్షణమే అనుమతులు లేని కాలేజీలను మూసివేయాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెట్టుపల్లి శివకుమార్ సిద్ధార్థ విక్రం సాత్విక్ శ్రావణ్ జస్వంత్ సాయి ముఖేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసులు

### ఘనంగా సత్కరించిన రాచకొండ కమిషనర్



**ఉప్పల్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ బుధవారం పదవీ విరమణ పొందిన సిఏఆర్ అంబర్ పేట రిజర్వ్ ఇన్స్పెక్టర్ యండి. గౌస్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సాదిక్ అలీ, వాలంటరీ పదవి విరమణ పొందుతున్న ఉప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ మనోహర్ రావు, ఎల్ బి నగర్ ఎస్సై జంగయ్య, కుషాయిగూడ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఖాజా జహీర్ఉద్దీన్ లకు సీపీ సుధీర్ బాబు రాచకొండ కార్యాలయంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్, ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్ ఇందిర, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, ఏసీపీ స్పెషల్ బ్రాంచ్ రవీందర్ రెడ్డి, సీఈ ఓ అకౌంట్స్ సుగుణ, సీఏ ఓ అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సి హెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ లో ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు



**రామంతాపూర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** విశ్వగురు మహాత్మ బసవేశ్వర 892వ జయంతిని పురస్కరించుకొని బుధవారం రామంతపూర్ ప్రధాన రహదారి చెరువు కట్ట పైన ఉన్న మహాత్మా బసవేశ్వరుని విగ్రహానికి రామంతపూర్ వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు కోట గుడ్డప్ప, ప్రధాన కార్యదర్శి సంకూరి కుమారస్వామి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, రామంతపూర్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా హాజరై బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయవాది బసవేశ్వరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వల్లపు జగన్ యాదవ్, రేవు నరసింహ కురుమ, తాళ్ల బాలకృష్ణ గౌడ్, కీర్తి, పలుగుల అంజయ్య, పో రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తమ్మలి రవి, వారితోపాటు రామంతపూర్ సమాజం సభ్యులందరూ, అంబర్పేట్, పటేల్ నగర్ సమాజాల వీరసేవ లింగాయతులు భారీ ఎత్తున తరలివచ్చి జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలతో చిన్నారుల ఆరోగ్యం పదిలం



**గోల్కొండ, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** నవజాత శిశువు పుట్టినప్పటి నుండి చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇస్తేనే చిన్నారులు భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ పద్మ వెల్లడించారు. నగరంలోని గోల్కొండ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి డాక్టర్ పద్మ ఆధ్వర్యంలో చిన్నారులకు ఆరోగ్య సిబ్బంది వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మ మాట్లాడుతూ గోల్కొండ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 65 వేల జనాభా ఉందని తెలిపారు. అందరి ఆరోగ్యమే లక్ష్యంగా తనతో పాటు వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి బుధవారం, శనివారం చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో సుమారు 70 నుండి 100 వరకు చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ ప్రాంతాలలో ఆరోగ్య కార్యకర్తలు పర్యటించి క్షేత్రస్థాయిలో చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. వ్యాధి నిరోధక టీకాల అవశ్యకతను తెలిపారు. చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు ఇవ్వడంతో భవిష్యత్తులో తదితర రోగాలు దరి చేరవని స్పష్టం చేశారు. అదేవిధంగా చిన్నారులలో పెరుగుదల వృద్ధి చెందుతుందని అన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని చిన్నారుల తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. మాతా శిశు ఆరోగ్యమే లక్ష్యంగా తనతో పాటు వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పీ. హెచ్. ఎన్ మణిమాల, స్టాఫ్ నర్స్ స్రవంతి, వైద్య సిబ్బంది ఉన్నారు.




నూతనంగా ఎన్నికైన సత్యానగర్ కాలనీ కమిటీ ఎన్నికైనా సందర్భంగా కాలనీ అధ్యక్షులు ప్రతినిధులు మల్కాజ్గిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యా నగర్ కాలనీ కమిటీ అధ్యక్షులు విజయకుమార్, కుశంగల సతీష్, తిక్క ప్రకాష్, ఉప్పల్ నియోజకవర్గం ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, డివిజన్ ఉపఅధ్యక్షులు అలుగుల అనీల్ కుమార్, రామోజీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

*–ఉప్పల్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):*

## ఆపరేషన్ కగార్ అంటే.. ఆదివాసీలను హత్య చేయడమేనా..?

### ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత రత్న కేదాసి



**హనుమకొండ, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశ ప్రజల మధ్య కులమత బేధాలు సృష్టిస్తూ బహిరంగంగా దళిత, గిరిజనులను అణిచివేతకు గురిచేస్తూ మరోపక్క ఆపరేషన్ కగార్ పేరుతో అమాయలైన ఆదివాసి ప్రజలను హత్యలు చేస్తుందని ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దళిత రత్న కేదాసి మోహన్ అన్నారు. బుధవారం హనుమకొండలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఆదివాసి ప్రజలను చంపేసి అక్కడి అడవులలో ఉన్న అపారమైన ఖనిజ సంపదను వారికి అప్పగించేందుకే ఈ హత్యలు చేస్తుందని అమిత్ షా పెట్టుకున్న టార్గెట్ ప్రకారం మార్చి 2026 నాటికి నక్సలిజం అంతం చేసి ఈ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ఇలా చేయడం అనేది దుర్మార్గమైన చర్య అని ఖండించారు. ఇప్పటికైనా దేశ ప్రజల విజ్ఞప్తుల మేరకు ఆపరేషన్ కగార్ ను నిలిపి వేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని మోహన్ మాదిగ కోరారు.

## శ్రీ ఆకాంక్ష ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**విద్యానగర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** అక్షయ తృతీయను పురస్కరించుకుని బుధవారం శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి పాలపర్తి సంధ్యారాణి మజ్జిగ, మంచి నీళ్ళు ప్యాకెట్స్ ను శృంగేరి శంకర మఠంలో భక్తులకు అందజేశారు. ఏప్రిల్ నెల అంతా ప్రతిరోజు మజ్జిగను వివిధ ప్రాంతాల్లో పంచామని వివరించారు. మజ్జిగ వితరణ కు దాతలు తమ వంతు సహకారం అందించారని, వారి సహకారంతో వేయి మందికి పంచ గలిగామని, మే నెలలో ఇంకా తీవ్రమైన ఎండలు ఉంటాయి కనుక, ఇంకాఎక్కువ మోతాదులో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రమణ,చంద్రశేఖర్, శైలజ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సీలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఓజీఎస్



**హైదరాబాద్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** బుధవారం విడుదలైన ఎస్ఎస్సీ ఫలితాల్లో ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్(ఓజీఎస్) విద్యార్థులు 99 శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లు స్కూల్ వైస్ చైర్ పర్సన్ మణికొండ ప్రార్థన తెలిపారు. జి.సిద్ధార్థ(10 జిపిఎ), 6 మంది విద్యార్థులు 90 శాతం, 25 మంది విద్యార్థులు 80 నుండి 90 శాతం మధ్య గ్రేడ్‌లు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయి పంచి పెట్టారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ప్రభాకర్, హెడ్ మిస్ట్రెస్ ఫహ్మిదా అభినందించారు.

కలం నిఘా

గురువారం, 1 మే 2025

## కాంగ్రెస్ లోకి భారీ ఎత్తున చేరికలు



**హబ్సిగూడ, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. పిఎస్ కాలనీ, నవరంగ్ గూడ, వాసవినగర్ లలో ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, సంపత్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు. హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బల్లెం గౌతమ్,కిరణ్ సాయి గైక్వాడ్, కిషోర్, విజయ్, శరత్, అశ్విన్, ప్రవీణ్, రూపేష్, రోహిత్, సాద్విక్, వినయ్, బన్నీ,చింటూ,మహి,పవన్ కుమార్, బాబులు, మహేందర్, శివమణి, హరీష్, రవి, షబానా, స్వాతి, మహేశ్వరి, అంజుం, మెహబూబా, శంకరమ్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, పరిశీలకురాలు పారిజాత, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## సుచిత్ర లో స్ప్రింట్ డయాగ్నొస్టిక్ ప్రారంభం




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి సుచిత్ర మెయిన్ రోడ్ రామ్ రాజ్ నగర్ కాలనీ గేట్ 2 వద్ద డాక్టర్ డి.భరత్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన స్ప్రింట్ డయగ్నోష్టిక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి స్ప్రింట్ డయగ్నోష్టిక్స్ సెంటర్ ను ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో 132 జీడిమెట్ల డివిజన్ బీజేపీ అధ్యక్షులు జోగిని రాజు, ప్రభాకర్ రెడ్డి, సిద్దిరాములు, సుధాకర్ గౌడ్,హన్మి రెడ్డి, శ్రీనివాస్,యేసు, తిరుపతయ్య, సతీష్, యశ్వంత్, పాపయ్య, నదీమ్, వెంకు తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్పేట్ లో కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించిన కెఎల్ఆర్



**బాలాపూర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ కార్పొరేషన్ సాయి నగర్ ఫేస్ 2 లో ఎస్సీ సెల్ చైర్మన్ క్యారెగారి శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్నీ కిచ్చినగారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను తిప్పికొడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, పీసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, మీర్పేట్ మాజీ కార్పొరేటర్లు గజ్జెల రాంచందర్, ముద్ద పవన్ కుమార్, నాయకులు మర్రి హనుమంత్ రెడ్డి, పోరెడ్డి భాస్కర్ రెడ్డి, బాల్ నింగిని జంగయ్య, గట్టు బాలకృష్ణ, మదారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. –

## పది ఫలితాల్లో బదనకల్ జడ్పీ విద్యార్థుల ప్రభంజనం



**ముస్తాబాద్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** పదవ తరగతి ఫలితాలలో ముస్తాబాద్ మండలం బదనకల్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రభంజనం సృష్టించింది. మొత్తం 24 మంది విద్యార్థులకు గాను 24 మంది 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ఏడుగురు విద్యార్థిని విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ మాట్లాడుతూ 500 పైగా మార్కులు సాయంత్రం విద్యార్థిని విద్యార్థులను మెమొంటోతో సత్కరించి. 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు గాను విద్యార్థిని విద్యార్థులు అందరినీ అభినందించారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులకు ప్రజా ప్రతినిధులకు గ్రామస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ధర్మారంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు





### నాణ్యతతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

**ధర్మపురి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ధర్మారం మండలంలోని దొంగతుర్తి, ఖిలావనపర్తి,శాయం పేట, నంది మేడారం గ్రామాలలో ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఖిలావనపర్తి గ్రామంలో పల్లె దవాఖాన,నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు.కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే మిల్లులోకి తరలించేందుకు అవసరమైన మేర వాహనాల సంఖ్య పెంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు.ఖిలా వనపర్తి పల్లె దవాఖానా పరిధిలో గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ గా ఏ.ఎన్.ఎం.లు చెక్ అప్ నిర్వహించి అవసరమైన టీకాలు వేసుకునేలా చూడాలని అన్నారు.నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ పరిశీలించి, ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా రిజిస్టర్ అయ్యేలా చూడాలని అన్నారు.ఎన్.సి.డి సర్వే పకడ్బందీగా నిర్వహించి బీపీ, మధుమేహం వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన మందులు పంపిణీ చేయాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు. అనంతరం నూతనంగా నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి మిగిలి ఉన్న పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం బంజెరూ పల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరు చేసిన 71 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో నాణ్యమైన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ నిబంధనలు ప్రకారం 400 ఫీట్లకు తక్కువ కాకుండా 600 ఫీట్ల లోపు ఇండ్ల నిర్మాణంలో 4 విడతలలో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం విడుదల చేయడం జరుగుతుందని,పనులు ప్రారంభించనీ లబ్ధి దారులను వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీడీ.హౌసింగ్ రాజేశ్వర్, తహసిల్దార్ యం.డి.వకీల్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, వైద్యులు డాక్టర్ అనుదీప్, డాక్టర్ సుష్మీత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పరశురాముని జయంతి వేడుకలు



**యాప్రాల్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** బ్రాహ్మణ ఏక్తా సంఘం ఆధ్వర్యంలో యాప్రాల్‌లోని మల్లన్న ఆలయ ఆడిటోరియంలో శ్రీ పరశు రామ జయంతి వేడుకలు ఓజా అధ్యక్షతన జరిగాయి. బ్రాహ్మణ ఏక్తా సంఘ్ అధ్యక్షుడు పంకజ్ కుమార్ త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఐపిఎస్ శ్రీరామ్ తివారీని పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి అభినందించారు. లక్ష్మణ్ తివారీ ముఖ్య అతిథికి నిత్య కర్మ పూజ ప్రకాష్ పుస్తకాన్ని, పవిత్ర దారాన్ని బహూకరించి కృష్ణ దేవ్ చౌబే సంగీతంతో స్వాగతం పలికారు. అందరు గురువులకు, గొప్ప వ్యక్తులకు బట్టలు, నిత్య కర్మ పూజా ప్రకాష్ పుస్తకాన్ని ఇచ్చి సత్కరించారు. విశిష్ట బ్రాహ్మణ సోదరులకు దుస్తులు ఇచ్చి సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథి పరశురాముడికి పుష్పగుచ్ఛాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వక్తలు అవధేష్ మిశ్రా, వినోద్ ధర్ దూబే, విశాల్ భట్, టిఎన్.పాండే, రాజేశ్వర్ పాండే తమ అభిప్రాయాలను పంచుకున్నారు. రణ్ విజయ్ చౌబే ముఖ్య అతిథికి పూలమాల వేసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా దాదన్ తివారీ, రాజు పాండే, ఎల్ఎన్.చౌబే, ఎస్ఆర్.చౌబే, సంజయ్ పాండే, ధీరేంద్ర చౌబే, మోహన్ జీ పాఠక్, సంజయ్ కుమార్ పాండే, ఎస్.పి.పాండే, కేసరి పాండే, హైకోర్టు న్యాయవాది సుశీల్ పాండే, అఖిలేష్ పాండే, ఇతర బ్రాహ్మణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అమరేంద్ర పాఠక్, లక్ష్మణ్ తివారీ, దాదన్ తివారీ, మోహన్ జీ పాఠక్, రాజు పాండే పాల్గొన్నారు.

# ప్రజల గౌరవం పొందేలా విధులు నిర్వర్తించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** పోలీసుల గౌరవ మర్యాదలు పెంపొందించే విధంగా నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తొలిసారి మడికొండ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో ఏర్పాటు సిసి కెమెరాల కంట్రోల్ రూంలోని సిసి కెమెరాల పనితీరు, స్టేషన్‌లోని వివిధ రికార్డు గదులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లోని పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, స్టేషన్ పనితీరుతో పాటు ,స్టేషన్ పరిధిలో ఏలాంటి నేరాలు జరుగుతాయి, ఎంత మంది రౌడీ షీటర్లు వున్నారు, రోజు ప్రమాదాల సంఖ్య, పోలీస్ స్టేషన్ పరిధి, స్టేషన్ సిబ్బంది మొదలక్కెన వివరాలను ఇన్స్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ ను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా నిజాయితీ పనిచేయాలని, ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని కోరారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలో హన్మకొండ హైదరాబాద్ ప్రధాన రోడ్డు మార్గం వుండటం ద్వారా ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట కాజీపేట ఏసిపి తిరుమల్, ఎస్ఐ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమే అభివృద్ధికి మూలస్తంభం

### మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కార్మిక కుటుంబాలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియా కు ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు.కార్మికులు దేశ నిర్మాణ శిల్పులని వారి శ్రమ లేకుండా అభివృద్ధి అసాధ్యమని పేర్కొన్నారు.కార్మికులు పని చేసే ప్రతిచోటా వారి వంతు శ్రమ,అంకితభావం నిండి ఉందన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రాణవాయువులా పనిచేసే ఈ వర్గాన్ని గుర్తించి,వారి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పదిహేను, పదిహేడవ లోక్ సభల్లో తాను కార్మికుల హక్కుల కోసం, సింగరేణి సమస్యలు పైన లోక్ సభలో మాట్లాడటం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికుల కోసం అనేక అభివృద్ధి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే అసంగటిత రంగ కార్మికులకు ప్రత్యేక గుర్తింపు కల్పించి వారికి సహాయం చేసే విధంగా నాడు అనేక కార్యక్రమాలు చేపట్టడం గర్వించదగిన విషయం అని పేర్కొన్నారు.ఇప్పటికీ పలు రంగాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి అవసరమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. కార్మికుల పట్ల ఉన్న అసమానతలు తొలగించేందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరమని, కార్మికుల శక్తిని గౌరవించడమే నిజమైన అభివృద్ధికి నాంది అని అన్నారు. దేశ అభివృద్ధికి జీవనాధారమైన వారిని గౌరవించడం,వారికో భద్రమైన జీవితం కల్పించడంతో పాటు వారి జీవితాల్లో వెలుగు నింపాల్సిన అవసరం ఉందని అని నామ స్పష్టం చేశారు.

## అఖిల భారత టాలెంట్ టెస్టులో వేదశ్రీకి మొదటి ర్యాంక్

### అభినందించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** తొమ్మిదవ తరగతి చదువుతూ ఆల్ ఇండియా టాలెంట్ సెర్చ్ పరీక్షలో నారాయణపేట జిల్లా నుండి పాల్గొనీ జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినందున జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, ఎస్పీ కార్యాలయంలో హెూమ్ గార్డ్ నరసింహులు, కూతురు వేదశ్రీని అభినందించి బంగారు పతకం, నగదు బహుమతి ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తున్న హెూంగార్డ్ నర్సింహులు కూతురు వేదశ్రీ, చిన్నతనం నుండి చదువుపై ఉన్న శ్రద్ధతో జాతీయస్థాయి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచి మొదటి ర్యాంకు సాధించడం గొప్ప విషయం అని ఇదే విధంగా మునుముందు బాగా చదవాలని, చదివించాలని పోలీస్ శాఖ నుండి పూర్తి సహకారం ఉంటుందని ఎస్పీ తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి చదువు పై మక్కువ చూపాలని విద్య ఒకటే మన జీవితాలను మారుస్తుందని అన్నారు.

## కొనుగోలు కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి

### రైతులకు సూచించిన అనంతగిరి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మి



**అనంతగిరి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మారుతున్న వాతావరణ దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని అనంతగిరి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మి అన్నారు. బుధవారం అనంతగిరి మండల కేంద్రంలో ఐకెపి ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వర్షానికి ధాన్యం తడవకుండా తార్పల్లిన్ పట్టాలు అందిస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వరి ధాన్యాన్ని నాణ్యతతో కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువస్తే మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. ధాన్యం తేమ శాతం లేకుండా చూసుకోవాలని రైతులకు పలు సూచనలు అందించారు. ఆమె వెంట సీసీ యేసు సుజాత కరుణ రైతులు తదితరులు పాల్గొన్నారు.–

## ఏపీ హంస అసోసియేషన్ మొవ్వ నూతన కార్యవర్గం



**మొవ్వ, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ఉమ్మడి కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్ హంస అసోసియేషన్ మొవ్వ తాలూకా కమిటీ ఆవిర్భావ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్ ముఖ్య అతిథిగా పాల్గొని కొత్తగా ఏర్పడిన తాలూకా కమిటీకి ఆశీర్వచనాలు తెలియజేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో హంస అసోసియేషన్ కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగేందుకు ఈ కమిటీ దోహద పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వివిధ ప్రదేశాల నుండి వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు హాజరై సంఘీభావం ప్రకటించారు. కమిటీకి ఎన్నికైన నూతన పదాధికారులను రాష్ట్ర అధ్యక్షులు అభినందించారు. మొవ్వ తాలూకా అధ్యక్షులుగా కె.రామాంజ నేయులు, తాలూకా సెక్రటరీగా కొల్లి విజయకుమారి అసోసియేట్ ప్రెసిడెంట్ యల్ రత్నకుమారి వైస్ ప్రెసిడెంట్ గా డి.వసుంధర జాయింట్ సెక్రటరీ జె ఏడుకొండలు ఉమెన్ సెక్రటరీ డి శ్రీలక్ష్మి ట్రెజరర్ వి.కృష్ణవేణి తాత్కాలిక ఎన్నికైనట్లుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి వై శ్రీనివాస్, ఉమ్మడి కృష్ణా జిల్లా సెక్రటరీ పి వి రమణ, విజయవాడ సిటీ అధ్యక్షులు జె సరోజినీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యల్ వనిత, మరోవైస్ ప్రెసిడెంట్ కే ఏ యల్ ప్రసన్న పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదానికి గురైన...

### గుడిసె వాసులను పరామర్శించిన ఆర్డీవో



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండలం, రావినారాయణ రెడ్డి కాలనీ పేస్ 3 లో ఇటీవల ప్రమాదానికి గురైన గుడిసెలను బుధవారం ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. అగ్ని ప్రమాదంలో తాము సర్వం కోల్పోయామని తమ సర్టిఫికెట్స్ కాలిపోయాయని బాధితులు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్ళారు. అగ్ని ప్రమాదంలో 200 గుడిసెలు కాలిపోయాయని అగ్ని ప్రమాద వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని బాధిత కుటుంబాలకు తగు న్యాయం చేస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీర హరి సింగ్ నాయక్, బిఓసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, సిపిఐ పార్టీ నాయకులు పొన్నాల యాదగిరి, సైదులు ముదిరాజ్, వట్టి నవనీత, కాటి అరుణ, సుజాత, వినోద్ నాయక్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు



**మనోహరాబాద్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని కాళ్ళకల్ గ్రామంలో కనిగిరి రాజు ఎస్సీ మాల అనే వ్యక్తిని హర్ష గౌడ్ అనే వ్యక్తి విచక్షణ రహితంగా కర్రతో, రాయితో నిన్న సాయంత్రం వాళ్ళ ఇంటి ముందట చేపలు పడుతున్నాడని నెపంతో కొట్టి గాయ పరిచినాడు, ఇందుకుగాను బాధితుడైన కనిగిరి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హర్ష గౌడ్ పై ఎస్సీ, ఎస్టీ, కేసు నమోదు చేయడం జరిగింది, విచారణ నిమిత్తం తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి కాళ్ళాకల్ గ్రామన్ని సందర్శించి పరిశీలించారు.

## సాయి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట

### విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొన్న కేఎల్ఆర్



**బాలాపూర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** మీర్పేట్ కార్పొరేషన్ ఆర్ఎన్ రెడ్డి నగర్ సాయిబాబా దేవాలయంలో జరిగిన శ్రీ ఆంజనేయ, పార్వతీ రామలింగేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కాలనీలో బడి, గుడి తప్పనిసరిగా ఉండాలని ఆకాంక్షించారు. హిందూ సాంప్రదాయాల వల్ల ఆధ్యాత్మిక వాతావరణం పెరుగుతుందని అన్నారు. సంస్కృతి సాంప్రదాయ విలువలను భవిష్యత్ తరాలకు అందించాలని వేదపండితులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, పల్లె పాండు గౌడ్, మాజీ కార్పొరేటర్లు గజ్జెల రాంచందర్, ముద్ద పవన్, మాజీ ఎంపీటీసీ పోరెడ్డి భాస్కర్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, బైగళ్ల ఓం ప్రకాష్, మహిళా నాయకురాళ్ళు పద్మ, జ్యోతి ఆలయ కమిటీ సభ్యులు జి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దేవినేని కుమారుడి వివాహానికి రేవంత్ రెడ్డి హాజరు

### స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు జవ్వాజి



**విజయవాడ, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు కుమారుడి వివాహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులు నిహార్,శ్రీ సాయి నర్మదలను సీఎం ఆశీర్వదించారు. అంతకుముందు హైదరాబాద్ నుంచి విజయవాడలోని ధనేకుల ఇంజనీరింగ్ కాలేజ్‌కు ప్రత్యేక హెలికాప్టర్‌లో రేవంత్ చేరుకున్నారు. హెలికాప్టర్ వద్ద తెలంగాణ సీఎంకు ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్,నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి,మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరితో కలిసి రేణుక చౌదరి ప్రధాన అనుచరుడు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజి ఆనందరావు స్వాగతం పలికారు. ఈ పెళ్లిలో సీఎం రేవంత్ రెడ్డి,ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రేవంత్‌ను చూసేందుకు జనం ఆసక్తి కనబరిచారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి టీం సభ్యులు దోర్నాల వెంకట రవి,ఆవుల గురుబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ కు ఎంపికైన ఉద్యమకారుడు బత్తుల



**హైదరాబాద్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ వారు నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమకారుడు ఖమ్మం జిల్లాకు చెందిన బత్తుల సోమన్నకు అరుదైన గౌరవం డాక్టర్ జోసెఫ్ పాలంగి చే ప్రధానం చేయబడింది. డాక్టరేట్ పొందిన సందర్భంగా టీజేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి సెక్రటరీ జనరల్ ప్రపోల్ రామ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి చంద్రన్న ప్రసాద్. రాజేంద్రప్రసాద్ భోగి పద్మ, మచ్చ పద్మ డోలక్ యాదగిరి సోమన్న కుటుంబ సభ్యులు బత్తుల పంకజ కొండపర్తి సాంబశివరావు, భవిత పక్రుద్దీన్, రామస్వామిరాజేష్ వెంకటేశ్వర్లు, అశోక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


# మత విద్వేషం, హిందూ దేశ స్థాపనే బిజెపి ఉద్దేశం




### రాంపూర్ ఎంపీ మౌలానా మొహిబుల్లా నద్వి, జె ఎన్ యు ప్రొఫెసర్ హఫీజ్ ల్ రెహమాన్

**ఖమ్మం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** దేశంలో మత విద్వేషం రగిలించడం, ప్రజాస్వామిక వ్యవస్థకి బదులు హిందూ దేశం స్థాపనే బీజేపీ ధ్యేయం అని ప్రొపెసర్ డాక్టర్ రామ్ పునియాని అన్నారు. బుధవారం మధిర ముస్లిం ఐక్య సంఘం మధిర నియోజక వర్గం అధ్యక్షులు మౌలానా ముజాహిద్ ఇషాతి,ఉపాధ్యక్షులు షేక్. హుస్సేన్ అధ్యక్షతన ఈద్ మిలాప్,వక్ఫ్ సవరణ చట్టం వ్యతిరేక బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మతం పేరుతో హింస,హత్యలు సాగిస్తూ 2 సీట్లతో ఎదిగి, గత 11 సంవత్సరాల నుండి అధికారం చెలాయిస్తూ మను ధర్మం తీసుకుని రావడానికి ప్రయత్నిస్తున్నా వారు హిందూ , ముస్లింల ఐక్యతను దెబ్బ తీస్తున్నారని విమర్శించారు. వారి ఈ ప్రయత్నాలు హిందూ ముస్లింలకు మాత్రమే కాకుండా క్రిస్టియన్, జైన్ వంటి వారికీ కూడా ప్రమాదమే అని ఆరోపించారు. వారి విద్వేషం కు వ్యతిరేకంగా మనం ప్రేమాభిమానాలు కురిపించాలని పిలుపు ఇచ్చారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన రాంపూర్ (ఉత్తర ప్రదేశ్) సమాజ్ వాదీ పార్టీ ఎంపీ మౌలానా మోహిబ్బుల్లా నద్వి మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం కేవలం రాజ్యాంగానికి వ్యతిరేకం మాత్రమే కాకుండా మన ప్రజాస్వామ్యానికి ప్రమాద కరం అన్నారు. అంతే కాదు ఈ చట్టం రూప కల్పనలో డజన్ మందిలో ఒక్కరే ముస్లిం వ్యక్తి ఉండటం, వక్ఫ్ ఆస్తుల సంరక్షణ, పేద ముస్లింల ప్రయోజనాలకు కోసం అనే వారి మాటల్లోని చిత్త శుద్ధి తెలుస్తుందన్నారు. వక్ఫ్ ఆన్యాక్రాంతం విషయంలో కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణలో శిక్ష కాలాన్ని తగ్గించడం గమనిస్తే మరిన్ని ఆక్రమణలకు ప్రోత్సాహం కలిగించినట్లు ఉందని దుయ్యబట్టారు. ఈ విషయంలో రాజీలేని పోరాటం ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివస్తుందని స్పష్టం చేశారు. జే ఎన్ యు ప్రొఫెసర్ హఫీజ్జుల్ రెహమాన్ మాట్లాడుతూ దేశంలో గత 11 సంవత్సరాల నుండి పరిపాలన చేస్తున్న భారతీయ జనతా పార్టీ హిందూ ముస్లిం పేరుతో రాజకీయాలు చేస్తూ మత కలహాలను సృష్టిస్తుందని ఆరోపించారు. ప్రస్తుతం వక్ఫ్ సవరణ చట్టం 2025 వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసమని అంటున్నా వాస్తవానికి ముస్లింల ఆస్తులను దోచుకునేందుకే అని విమర్శించారు. రైతుల ప్రయోజనాల కంటూ రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చినప్పుడు రైతులు ఏ విధంగా పోరాడి ఆ చట్టాలను వెనుకకు తీసుకునేటట్టు చేసిన తీరులోనే ఈ వక్ఫ్ సవరణ చట్టాన్ని కూడా వెనుకకు తీసుకోక తప్పదని హెచ్చరించారు. అప్పటివరకు మన పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో మైనార్టీ కమిషన్ తెలంగాణ చైర్మన్ తారీక్ అన్సారీ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారావు,సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, ఎం బి టి అధికార ప్రతినిధి అంజాతుల్లా ఖాన్ ఖలీద్, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం యూనిట్ బాధ్యులు మౌలానా మహమ్మద్ సయాద్ అహ్మద్ ఖాష్మీ, మహమ్మద్ అసాద్, మహమ్మద్ ఇలియాస్, ముఫ్తీ జలాలుద్దీన్, మౌలానా అబ్దుల్ ఖాదర్, హాఫీజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్, టిఆర్ఎస్ ఖమ్మం జిల్లా మైనార్టీ అధ్యక్షులు తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెరుగన్నం పంపిణీ



**సిద్దిపేట, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో బుదవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దొంతుల సత్యనారాయణ మేఘమాల దంపతుల సౌజన్యంతో పెరుగన్నం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్ నంగునూరి సత్యనారాయణ, లయన్ రావి కంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా లయన్ దొంతుల సత్యనారాయణ మేఘమాల వివాహ వార్షికోత్సవం, అక్షయ తృతీయ సందర్భంగా పెరుగన్నం పంపిణీ చేయడం జరిగిందని, అక్షయ తృతీయ రోజున వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని దొంతుల సత్యనారాయణ మేఘమాల దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పెరుగన్నం పంపిణీ, నిరుపేద మహిళలకు చీరలు, పంపిణీ చేయడం జరిగిందని వ్యాపారంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటున్న లయన్ దొంతుల సత్యనారాయణ మేఘమాల దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ గుడాల రాధాకృష్ణ, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, కైలాస ప్రభాకర్, రుక్మయ్య, లచ్చులు, కాశీనాథ్, కైలాస ప్రశాంత్, ఉమేష్, లక్ష్మణ్, గందే సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతీతో భూ వివాదాలు పరిష్కారం

### జిల్లా కలెక్టర్ మను చౌదరి



**సిద్దిపేట, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారులు బుధవారం నిర్వహించిన భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ లు కలసి రైతులకు, భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ రైతులకు ఈ భూ భారతి చట్టంతొ చక్కటి పరిష్కారం జరుగుతుందని. ఈ చట్టంపై రాష్ట్ర ప్రజలకు రైతులకు పూర్తి అవగాహన కల్పించాలనీ సంబంధిత అధికారులకు తెలిపారు. ఖరీదుకు తీసుకున్న భూములను వారి పేర్లపై రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు. ప్రభుత్వ,ప్రైవెట్ భూములను ఎవరైనా విక్రయవిక్రయాలు వారివారి పేర్ల మార్పిడిపై రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఆస్కారం ఈ చట్టంలో సులువుగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సదానందం, పి ఏ సి ఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ లింగ మూర్తి,తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



### త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక

**పాకాల, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో వేసవి సెలవుల సందర్భంగా "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" వి.కోట కమిటీ, బంగారుపాళ్యం1 కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం తిరుపతి జిల్లా పాకాల మండలం లోని జయదేవపురం, సామిరెడ్డి పల్లి, తోటపల్లి, చిన్న బైనపల్లి, పెద్దబైనపల్లి, కోనపరెడ్డిపల్లి, దాసర్లపల్లి, రుద్ర రాఘవయ్య పల్లి గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. జీవాత్మ,ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుంది. అదే త్రైత సిద్ధాంతం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. గ్రామస్తులకు గురువు గారు రచించిన 101 త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలు గురించి వివరించి వారి జీవితంలో జ్ఞానమార్గంను అనుసరించ వలసిందిగా కోరారు. భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తి యోగ అధ్యాయంలో 16,17 శ్లోకాలు త్రైత సిద్ధాంతానికి ఆధారం అని, త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాలను రూపు మాపడానికి ప్రజల మధ్యలో ఉన్న అసమానతలను తొలగించడానికి, సర్వ మతాలకు దేవుడు ఒక్కడేనని ప్రజలలో దైవ భక్తిని పెంపొందించడానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక-వి,కోట కమిటీ, బంగారుపాళ్యం1 కమిటీ అధ్యక్షులు సభ్యులు అశోక్ బాబు, బాలాజీ నరసరావు పేట సుధీర్,చరణ్, వాణిశ్రీ, ఝాన్సీ, విజయ్,హరి, హేమతేజశ్వి, గౌతమ్, ఉదయ్, సుస్మిత, రాణెమ్మ పాల్గొన్నారు.

## బసవేశ్వరుని బోధనలు స్ఫూర్తి దాయకం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** బసవేశ్వరుని బోధనలు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మహాత్మా బసవేశ్వర 892 జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కలెక్టరేట్ లో బసవేశ్వర చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు సమసమాజ స్థాపన కోసం పోరాటం చేశారని, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన చేసిన కృషి సమాజం మరువలేనిదని తెలిపారు. లింగ వివక్షతను సమూలంగా వ్యతి రేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్ప లత, డిఆర్డీఓ కౌసల్యాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణలో ఆదర్శనంగా నిలిచిన వెంకటాచారి

### ఆర్టీసీలో పదవీ విరమణ సన్మానం



**హైదరాబాద్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి విధి నిర్వహణనే కర్తవ్యంగానిరంతరం పనిచేసి అందరి మన్ననలు పొందిన సీనియర్ అసిస్టెంట్ (ఫైనాన్స్) ఎం.వెంకటాచారి అభినందనీయుడని ఆర్టీసీ డిప్యూటీ సీఈఓ (జి హెచ్ జెడ్) తిరుమలమ్మ, బీనా తెలిపారు. ఆర్టీసీ డిప్యూటీ సీఈవో (జీహెచ్ జెడ్) కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ (ఫైనాన్స్) గా విధులు నిర్వర్తిస్తున్న ఎం వెంకటాచారి పదవి విరమణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో సమయపాలన పాటించి ఎప్పటికప్పుడు తన పనులను పూర్తిచేసి అందరికి ఆదర్శంగా నిలిచి మన్నలను పొందినట్లు తెలిపారు. ఆయన పాటించిన క్రమశిక్షణ, విధి నిర్వహణను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ కే ఎల్ ఎన్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్(ఫైనాన్స్) యాదయ్య, నర్సిరెడ్డి, స్వరూప రాణి, సూపరిండెంట్(ఫైనాన్స్) వెంకటయ్య, సత్తయ్య, అబ్బయ్య, ఉద్యోగులు రాములు, నీల శ్రీశైలం, వెంకటయ్య, ఆర్ కే రావు, శ్రీనివాస్, నీలిమ, హరిష, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షపై అవగాహన సదస్సు

### సదర్ షాపురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం



**మోత్కూరు, ఏప్రిల్ 30(నిఘా న్యూస్):** మండలంలోని సదర్ షాపురం గ్రామంలో మోత్కూర్ ఇన్చార్జి ఎమ్మార్వో ఉపేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌరహక్కుల దినోత్సవ సమావేశంలో ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ బుధవారం పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో కుల వివక్ష చూపినట్లయితే చట్టరీత్యా కేసులు ఎదుర్కొంటారని ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ రాజాలు బాయ్,మెడికల్ ఆఫీసర్ హేమంత్,ఆర్ఐ సుమన్, అగ్రికల్చర్ ఆఫీసర్ అశోక్,హెడ్ కానిస్టేబుల్,గ్రామపంచాయతీ సిబ్బంది సూరారం భాస్కర్, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి



**మోత్కూరు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** పాలడుగు గ్రామం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయింపులో అవకతవకలు జరగాయని ఎంపీడీవో కి వినతిపత్రం అందజేశారు. బుధవారం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా అస్సలు అర్హులైన వారిని ఎంపిక చేయకుండా ఇష్టానుసారంగా ఎంపిక చేసే విధానాన్ని మార్చుకొని కనీస అవసరాలు కూడు,గూడు తీర్చు కోలేని వారిని ఎంపిక చేయాలని, ఎంపిక చేసే విధానం చాలా దారుణంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా ఎంపిక సరియైన విధానంలో ఉండాలని,లబ్ధిదారులను తయారుచేసిన వ్యక్తుల పేర్లను పునర్ పరిశీలించి నిరుపేదలకు ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కో ఆర్డినేటర్ కె బి రాజు,మోత్కూర్ మండలం ఉపాధ్యక్షులు జిట్ట మురళి, కొంపెల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లిళ్లకు వరంగా మారిన కళ్యాణ లక్ష్మి



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డల పెళ్లిలకు వరంగా మారాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ లోని టీజీఐఆర్డిలో రాజేంద్రనగర్ మండలంలోని లబ్దిదారులకు 462 షాదీముబారక్, 102 కల్యాణ లక్ష్మి, చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్ధిపొందాలన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధిచేకూరుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు,పార్టీ నాయకులు, తహసీల్దార్, సిబ్బంది ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి ఏజెఆర్ ఫౌండేషన్ సహాయం



**వలిగొండ, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో నాతల్లగూడెంలో ఏజెఆర్ ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డి అధినేత నాతల్లగూడెం గ్రామానికి చెందిన ఉండాడి రామకృష్ణ,ప్రీతి వివాహ వేడుకల్లో వేములకొండ గుట్ట మత్స్యాద్రి ఫంక్షన్ హాల్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకి ఏ జె ఆర్ ఫౌండేషన్ అధినేత 10 వేల రూపాయలు ఏ జె ఆర్ ఫౌండేషన్ అందించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ




**హైదరాబాద్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** దేశ వ్యాప్తంగా జనగణనలో కులగణన చేపట్టాలని కేంద్ర కేబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని జాతీయ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం రాహుల్ గాంధీదేనని అన్నారు. బుధవారం ఫోరం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీల మద్దతు కూడగట్టుకొని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42 శాతం బీసీ బిల్లులను ఆమోదిస్తూ తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, 22 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసిన బీసీ ఆజాది జేఏసీ చైర్మన్, హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్ దీక్ష ఫలించిందన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కులగణన చేపడతామని ప్రకటన విడుదల చేయడం గొప్ప పరిణామం అన్నారు. 2021లో జనగణనలో కులగణన చేపట్టాలని సుప్రీంకోర్టులో కేసు వేసి అన్ని సంఘాలను సమన్వయం చేసుకొని పోరాటం కొనసాగించానని పేర్కొన్నారు. వీటన్నింటి ఫలితంగానే జనగణనలో కులగణనకు కేంద్రం నడుం బిగించినట్లు స్పష్టం చేశారు.

## ఐకెపి సెంటర్లను సందర్శించిన జిల్లా అధికార యంత్రాంగం



**తూప్రాన్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండల పరిధిలోని పిఏసిఎస్ సెంటర్స్, రావెల్లి, తూప్రాన్, నాగులపల్లి, యావపూర్, బ్రాహ్మణపల్లిలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను జిల్లా అధికార యంత్రాంగం సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఇన్చార్జిలతో మాట్లాడి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారికంగా సూచించారు. ఇందుకుగాను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసిన ధాన్యమును రైస్ మిల్ లకు తక్షణమే చేర్చాలని వ్యవసాయ రైతులకు ఇబ్బందులు కలగ కుండా చూసుకోవలసిన బాధ్యత అధికారులదేనన్నారు, అంతేకాకుండా రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాల్సిందిగా సూచన ప్రాయంగా తెలియజేసినారు. ఇందులో మెదక్ డి ఎస్ ఓ, సివిల్ సప్లై మేనేజర్, ఎమ్మార్వో విజయలక్ష్మి, డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్, ఆర్ ఐ ప్రేమ్ కుమార్ లు ఉన్నారు.



రామచంద్ర వెంకట పుష్పావతి యాదవులను టిడిపి తిరుపతి ఇన్ చార్జ్ మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ, టిడిపి పార్లమెంట్ తిరుపతి అధ్యక్షులు యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవులు దుశాల వాళ్ళు కప్పి పుష్పగుచ్చాలని అందించి శుభాభినందనలు తెలిపారు, తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తూ బుధవారం పదవి విరమణ పొందిన రామచంద్ర యాదవ్ వెంకట పుష్పావతి యాదవ్ దంపతులను తిరుపతి టిడిపి నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం దంపూరి భాస్కర్ యాదవ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

*తిరుపతి ఏప్రిల్ 30(నిఘా న్యూస్):*

## గోదావరి జిల్లా ఆర్య వైశ్య సంఘం ప్రమాణ స్వీకారం

### ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య మహాసభలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల



**గోకవరం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** గోకవరం గోపి కృష్ణ ఫంక్షన్ హాల్ నందు జరిగిన తూర్పు గోదావరి జిల్లా ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం మహోత్సవంలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. తూర్పు గోదావరి జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన బత్తుల సత్తిబాబు కి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు చేసిన సేవ మరెవ్వరూ చేయలేరు. ఆర్యవైశ్య అన్నదాన కేంద్రం లేని దేవాలయం ఎక్కడా ఉండదని ప్రశంసించారు. దాన గుణం సేవాగుణంలో ముందుండే వారే ఆర్యవైశ్యులన్నారు.నూతన అధ్యక్షులు బత్తుల సత్తిబాబు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. అలాగే కూటమి ప్రభుత్వం విజయంలో ఆర్యవైశ్యులు కృషి ఉందని తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేసారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ

### ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించండి

### మాజీ ఎంపీపీ డి.బిందు మాధవి



**రామచంద్రపురం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ ఎంపీపీ, డి బిందు మాధవి అన్నారు. బుధవారం మండలంలోని అనుపల్లి పంచాయతీ గోకులాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక చొరవ చేపడుతున్నారని తెలిపారు. అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే పులివర్తి నాని రూ. 13 లక్షల రూపాయలను సర్వ శిక్ష అభియాన్ నిధులను మంజూరు చేయించారని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలోనే శిక్షణ పొందిన, అనుభవం ఉన్న ఉపాధ్యాయుల ద్వారా విద్య బోధన దొరుకుతుందన్నారు.ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలలో ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే ఉత్తమ ఉత్తీర్ణత శాతాన్ని సాధించారనే విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు మోడల్ స్కూల్ లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు. మోడల్ స్కూల్ లో చదివే విద్యార్థులకు రవాణా చార్జీలు, ఉచితంగా పుస్తకాలు, భోజనం, యూనిఫామ్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ఇంజనీరింగ్ అధికారి చంద్ర, స్థానిక టిడిపి నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, జవహర్ రాయల్, మహేష్, పంతల చిట్టిబాబు, మునిరత్నం నాయుడు, ప్రకాష్, నరేష్ రెడ్డి, రమణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, పేరెంట్స్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారణపై మత పెద్దలకు అవగాహన

### ప్రగతి సంస్థ డైరెక్టర్.కెవి.రమణ




**తిరుపతి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** యాక్సిస్టు టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్ లో భాగంగా అక్షయ తృతీయను పురస్కరించుకొని బాల్యవివాహాలు జరగబోతాయని ముందస్తు ఆలోచనతో భారతదేశంలో అన్ని రాష్ట్రాలు, జిల్లాలలో స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో వివిధ దేవాలయాలు, చర్చిలు, మసీదులలోని మత పెద్దలతో కలిసి బాల్య వివాహాల పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా తిరుపతి జిల్లాలో హిందువుల దేవాలయం బాల్య వివాహాలు నిర్మూలించడంలో మత పెద్దలు అయినటువంటి పురోహితులు, పాస్టర్లు, ఇమామ్లు సహకరించాలని, మన సమాజాన్ని బాల్య వివాహాలు లేని సమాజంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరం భాగస్వామి అవ్వాలని వారందరితో కలిసి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కెవి రమణ మత పెద్దలతో మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం దేశంలోనే అతిపెద్ద ప్రజా సంఘాల నెట్వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జేఆర్సీ) లో భాగస్వామమైనటువంటి ప్రగతి సంస్థ బాల్య వివాహాలను నివారించడానికి వివిధ మత పెద్దలతో అవగాహనా కార్యక్రమం చేపట్టామని, మద్దతు అమోఘమని ఆయన పేర్కొన్నారు. మత పెద్దల సహకారంతో పూర్తిగా బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమం సాధ్యపడుతుందని, వారిని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తున్నామని ఆయన తెలిపారు. నేడు జిల్లాలోని దేవాలయాల ఎదుట బాల్యవాహాలు చేయరాదని స్పష్టంగా రాసి ఉన్న హెచ్చరిక బోర్డులు ఉంచామని తెలియజేశారు. లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించడానికి ఫోక్సు చట్టం, ఇతర చట్టాలతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు,పోలీస్ వారు, మీడియా, వివిధ రకాల సంస్థలు పనిచేస్తున్నాయని ఆయన వివరించారు. 2030 నాటికి మన దేశాన్ని బాల్య వివాహ రహిత భారతదేశంగా తీర్చిదిద్దరంలో మనమందరం భాగస్వామ్యం అవ్వాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్స్ రాజారెడ్డి, నారాయణ, సివి.రామరాజు, సి.నాగరాజు రెడ్డి, మండల కోఆర్డినేటర్స్ జయలక్ష్మి,శిరీష, సుభాష్, చంద్రబోస్, చంద్రశేఖర్, కో ఆర్డినేటర్స్ వెంకటేష్, మురగయ్య రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### తెలంగాణ రాష్ట్ర పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి




**ఆలేరు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు గౌడ్ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్కు వద్ద ఆలేరు నుండి పెన్షనర్లు ఇందిరా పార్కుకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా బొమ్మ కంటి బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ రిటైర్డ్ విశ్రాంతి ఉద్యోగస్తులకు గ్రాట్యూటీ రిటైర్డ్ విశ్రాంతి ఉద్యోగస్తులకు బిల్లులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేట్ హాస్పిటల్లో ఈ హెచ్ ఎస్ హెల్త్ కార్డులు హెచ్ ఎస్ కార్డులు చెల్లుబాట్లు అయ్యేటట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 30 ఏళ్ల నుండి 40 ఏళ్ల పాటు ప్రభుత్వం లేదా ప్రజలు చేసిన సేవలు విశ్రాంత ఉద్యోగవలు పలు రకాలుగా గురవుతున్నారని సమస్యలను వెంటనే ప్రభుత్వం గుర్తించాలని పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మహా ధర్నాలు యాదాద్రి జిల్లా సహ అధ్యక్షురాలు లింగ అరుణమ్మ కడారి రమేష్ బాబు ,సభ్యులు ఏ బాలేశ్వర్ బిక్షపతి పంతులు జిట్టా భాస్కర్ జ్ఞానేశ్వర్ జగన్మోహన్ యాదగిరి లక్ష్మీనాచారి బాల్ నరసయ్య దాసరి అంజయ్య విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ రీజనల్ బ్యాంక్ ప్రధాన అధికారిగా శ్రీనివాస్

### జిల్లా కలెక్టర్ ను కలిసి ప్రాధాన్యత అంశాలపై సమీక్ష



**సిద్దిపేట, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లాతో పాటు సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు నూతన యూనియన్ రీజనల్ బ్యాంక్ ప్రధాన అధికారిగా బి.శ్రీనివాస్ బదిలీపై వచ్చినారు. బుధవారం వారు యూనియన్ రీజనల్ బ్యాంక్ ప్రధాన బాధ్యతలు తీసుకునే ముందు, సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరిని కలిసి మొక్కను అందజేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ పథకాల నియమాంకం ఏవిదంగా అందించాలని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మను చౌదరి సలహాలతొ ముందుకు సాగనున్నట్లు జిల్లా ఎల్ డీబి అధికారి హరిబాబు, శ్రీనివాస్ లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పథకాలు వడ్ల కొనుగోలు కేంద్రాలు, రాజీవ్ యువ వికాసం, మహిళా శక్తి, రైతు భరోసా, ఎస్ హెచ్ జి యూనియన్ బ్యాంకులలో ప్రజలకి ఏలాంటి ఇబ్బంది. జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఇదివరకు సిద్దిపేట జిల్లాలో అర్ ఎచ్ ఓ గా పని చేసిన వికాస్ ముంబాయికి బదిలీపై వెళ్లినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎల్ డి బి అధికారి హరిబాబు, యూనియన్ బ్యాంక్ డివై ఆర్ఎం రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఆదివాసి ఉద్యోగుల సంఘం నేతలు



**ఇల్లందు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం కొమరం భీమ్ కాలనీ నందు రోడ్డు, నీటి సమస్యల పై ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో చర్చించిన ఆదివాసి ఉద్యోగుల సంఘం నాయకులు బుగ్గ రామనాథం, గుమ్మడి సమ్మయ్య, గుమ్మడి సుజాత, కాలనీ పటేల్ పెద్దలయ్య తదితరులు ఉన్నారు.

## పదవ తరగతిలో మండల టాపర్ గా కీర్తన







**మోత్కూరు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** మోత్కూరు లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ నుండి 36 విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా బుధవారం వెలువరిచిన ఫలితాలలో 100 శాతం ఫలితాలతో ప్రైవేటు పాఠశాలలో మండలం సెకండ్ టాపర్ గా బంధ కీర్తన 552 మార్కులు సాధించారు.547 మార్కులతో ఎరుకల స్నేహ,545 మార్కులతో మొగుళ్ళ రేణుశ్రీ రాణించారు.9 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించారు. మండలంలో 500 పైగా మార్కులతో 9 మంది సాధించిన ఘనత లిటిల్ ఫ్లవర్ దే అని ఈ ఫలితాల పట్ల లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ ఓ.సత్యనాథ్ హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కృష్ణ,రవి చందర్, చిట్టిబాబు, మత్స్యగిరి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమరావతి పునః ప్రారంభ సభను జయప్రదం చేయండి

### పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**క్రోసూరు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** క్రోసూరు మండలంలో రాజధాని అమరావతి పునః ప్రారంభ సభ జయప్రదం చేయాలని కోరుతూ మండల నాయకులతో జరిగిన సమావేశంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మే 2న జరిగే అమరావతి రాజధాని అభివృద్ధి పనుల ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సభలో నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరిన ఎమ్మెల్యేలు సభను జయప్రదం చేయడంతోనే రాష్ట్రానికి పెద్ద ఎత్తున హామీలు వచ్చి అభివృద్ధి సాధ్యమవుతుందన్న ఎమ్మెల్యేలు భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం జరిగే చారిత్రాత్మక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్న ఎమ్మెల్యేలు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు షేక్ భాషా మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో పీవీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



మేడ్చల్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్): మేడ్చల్ పట్టణంలోని పాపారాయ విద్యానికేతన్ పాఠశాల చెందిన పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు 93 శాతం రావడం చాల సంతోషం గా ఉందని పాఠశాల యాజమాన్యం తెలిపారు. 600 మార్కులకు గాను 558 మార్కులు ఇద్దరు విద్యార్థులకు సాధించారని తెలియజేశారు. మొత్తం విద్యార్థులలో 8 మందికి 500 పైచిలుకు మార్కులు వచ్చాయని, 100 శాతం ఉత్తీర్ణత రావడం గర్వకారణం అని ఇంకా రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు తీసుకరావడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## పేద ఆర్యవైశ్యులను ఆదుకోండి

### మంత్రి ఎస్ సవితకు కొండబాబు విజ్ఞప్తి




**జగ్గంపేట, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ప్రభుత్వమందిస్తున్న ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ల రుణాలను ఆర్యవైశ్యులలో ఉన్న పేదవారందరిని అర్హులుగా గుర్తించి రుణాలు మంజూరు చేయాలని కోరారు. గడువులోగా యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖమంత్రి ఎస్.సవిత కు విజ్ఞప్తి చేసిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు బుధవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఆయన మంత్రిని కలిసిన అనంతరం మాట్లాడుతూ లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో పేద ఆర్యవైశ్యుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణమే అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని మంత్రికి స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు మాత్రమే ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రభుత్వం అందజేసే ఆర్థిక చేయూతను వినియోగించుకునేలా పేద ఆర్యవైశ్యు లందరూ వివిధ వ్యాపారాలు చేసుకునేలా అవకాశం కల్పించాలని కోరామని తెలియజేశారు.

## పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

### అంధకారంలో బుద్వేల్ గ్రామం
### వెలగని వీధి దీపాలు
### గాలికి వదిలిన నిర్వహణ
### ఫిర్యాదులు చేసినా పట్టించుకోని వైనం





**రాజేంద్రనగర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ గ్రామంలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారులతో పాటు బస్తీలు కాలనీల్లో ఇదే పరిస్థితి నెలకొందని అంటున్నారు. ఫిర్యాదు చేస్తే ఇప్పుడు అప్పుడు అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప మరమ్మత్తులు చేపట్టి, అవసరం ఉన్న చోట కొత్తవి ఏర్పాటు చేయడం లేదంటున్నారు గ్రామస్థులు. నిర్వహణ గాలికి వదిలే శారని, ఇప్పటికైన వీధి ధీపాలకు మరమత్తులు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సంగీత



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** డివిజన్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి పరచడం జరుగుతుందని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలో హుడా కాలనీ 8 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను స్థానికులు అధికారులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ లోని అన్ని కాలనీలు బస్తిల్లో దాదాపు సిసి రోడ్డుల తోపాటు అన్ని మౌళిక సదుపాయలను కల్పించడం జరిగిందన్నారు. ఇంకేమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. దశలవారీగా అన్ని పనులను పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఏం.కొమరయ్య,సులిగే వెంకటేష్,వెంకట్ రెడ్డి,ముఖేష్ బిరాధర్, శశికాంత్, శర్మ,విజయ్,స్వామి,రాహుల్ బిరాధర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ట్రాఫిక్ సిఐ లెనిన్ బాబు బదిలీ

### మిఠాయిలు పంచి సంబురాలు
### జరుపుకున్న హెూంగార్డులు




**అంబర్ పేట, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** అంబర్ పేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లెనిన్ బాబును బదిలీ చేస్తూ పాతబస్తీ కామాటిపుర పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా నియమిస్తూ నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్లకు పైగా ఇక్కడ విధులు నిర్వహించిన లెనిన్ బాబు పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రధానంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పనిచేసే హెూంగార్డులను, కానిస్టేబుళ్లను డ్యూటీ ల పేరుతో ఆయన వేధించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ సిఐ వేధింపులపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు( పిటిషన్లు ) చేసినట్లు తెలిసింది. అదేవిధంగా కొంతమంది వాహనదారులు సైతం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వైఖరి పై ఉన్నతాధికారులకు ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఎట్టకేలకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లెనిన్ బాబును ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో కొంతమంది హెూంగార్డులు మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నట్లు తెలిసింది. అదేవిధంగా స్థానిక మీడియా ప్రతినిధులతో సైతం సీఐ లెనిన్ బాబు బాగుండేవారు కాదు.

## రామానజాచార్యుల జయంతి సందర్భంగా రాజేష్ గాత్ర కచేరి



**తిరుపతి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** చిత్తూరుకు చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు రాజేష్ కుమార్ గాత్ర కచేరి శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది. స్థానిక టీటీడీ అన్నమాచార్య కళామందిరంలో బుధవారం రామానజాచార్యుల జయంతి సందర్భంగా రాజేష్ గాత్ర కచేరిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు సంకీర్తనలు, కృతులను మృదు మధురంగా ఆలపించారు. రాగ భావ యుక్తంగా, భక్తి భావంతో ఆయన శ్రీవారికి స్వర నీరాజనం అందించారు. ఉన్నతోన్నతుడు ఉడయవరు. ఉప్పడముగా ఉన్నారిందరూ. వీడివో అల విజయరాఘవుడు. వంటి సరికొత్త సంకీర్తనలను మధురంగా ఆలపించి శ్రీవారికి అంకితం ఇచ్చారు. కీబోర్డ్– భరద్వాజ్, తబలా– గోపి, శృతి– వెంకటేష్ లు పక్క వైద్యాలపై సహకరించి కచేరిని రక్తి కట్టించారు.

## బసవేశ్వరుడుకి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**రామచంద్రాపురం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** 12వ శతాబ్దంలో సమాజంలో కుల మత వర్ణ వ్యవస్థను రూపుమాపేందుకు కృషి చేసిన మహెూన్నత వ్యక్తి మహాత్మా బసవేశ్వరుడని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు. విశ్వ గురు, మహాత్మా బసవేశ్వరుడి 892 వ జయంతిని పురస్కరించుకొని వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో బీరంగూడ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని, బసవేశ్వరుడి కాంస్య విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడి బోధనలు ప్రతి ఒక్కరికి అందించాలన్న సమున్నత లక్ష్యంతో 30 లక్షల రూపాయల సొంత నిధులతో బీరంగూడ చౌరస్తాలో రెండు సంవత్సరాల క్రితం బసవేశ్వరుడి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 12వ శతాబ్దంలో అనుభవ మంటపం ఏర్పాటు చేసి సమాజంలో కుల, మత, వర్ణ,లింగ భేదాలకు వ్యతిరేకంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన బోధనలు నేటి తరానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన లార్డ్స్ విద్యార్థులు



**బాలాపూర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** బుదవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో లార్డ్స్ విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. పరీక్షలు ఏవైన ఫలితాలలో మేమే నెం.1 అనే విధంగా లార్డ్స్ విద్యార్థులు తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శిస్తూ ప్రభంజనం సృష్టించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ధరణి-581, పూజ-577, హర్షిత-577, కృపాలిని-576, గోపిక-572, వెంకట ప్రణీత్ కుమార్-572, లాస్య-570, తేజా నాయక్-569, మేఘన-569, మనోజ్ఞ-566, మనోహర్-566, శిల్ప-566, మనోజ్ గౌడ్-566, అర్చన-566, సుష్మ-566, లోకేష్-564, జ్యోష్న-562, వాసవి-561, నిహారిక-560 కాగా 560 పైగా మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో అగ్రగామిగా నిలిచారు. అదే విధంగా 560 మార్కులకు పైగా దాదాపు 42 మంది విద్యార్థులు సాధించడం జరిగింది. అంతే కాకుండా 34 విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించారు. 143మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారి తల్లితండ్రులను పాఠశాల ఛైర్మెన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మెన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్ కుమార్, అన్ని బ్రాంచీల ప్రధానోపాయుళ్ళు అభినందించారు. అదే విధంగా విద్యార్థుల ఫలితాలకై కృషి చేసినందుకు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని అభినందించారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

### రోడ్డు ప్రమాదమా లేక ఎవరైనా కొట్టారా..?




**సైదాబాద్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో రోడ్డుపై రక్తం మడుగులో పడి ఉన్న సంఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారము ఇవ్వడంతో వారు అక్కడికి అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఎల్బీనగర్ గుంటి జంగయ్య కాలనీకి చెందిన దర్శ మధుసూదన్ (55) మంగళవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మధుసూదన్ మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతంలో చంపాపేట్ ఎమ్మెన్నార్ ఫంక్షన్ హాల్ ఎదురుగా తలకు తీవ్ర గాయమై రోడ్డుపై రక్తపు మడుగులో పడి ఉన్నాడు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు సైదాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు 108 అంబులెన్స్ లో మధుసూదన్ ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి ఆయన మరణించారు. రాత్రి అయినా మధుసూదన్ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై బంధువుల ఇంటికి వెళ్లి వాకాబు చేశారు. చివరకు ఉస్మానియా ఆసుపత్రిలో మధుసూదన్ మృతి చెంది ఉన్నట్లు తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. మధుసూదన్ మృతి పై ఆయన కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో సైదాబాద్ పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి సీసీ ఫుటేజ్ లను పరిశీలించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. మధుసూదన్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడా లేక ఎవరైనా కొట్టారా అనే విషయం సిసి పుటేజీ ద్వారా తెలుస్తుందని వారు అంటున్నారు.


## బలవంతపు పరీక్షలు, ఫీజు వసూళ్లు విరమించుకోవాలి

### అరోరా డీమ్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థుల ఆందోళన
### బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకులు దంతం రాకేష్




**మేడిపల్లి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా పర్వతాపూర్ శివారు ప్రాంతంలో ఉన్న అరోరా డీమ్డ్ విశ్వవిద్యాలయ ఎంబీఏ, ఎంసీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పది రోజులుగా విశ్వవిద్యాలయం మధ్యంతరంగా తీసుకొచ్చిన పరీక్ష షెడ్యూల్ ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఆందోళన నిర్వహిస్తున్నారు. విద్యార్థుల ఆందోళనకు మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్బంగా దంతం రాకేష్ మాట్లాడుతూ అరోరా విశ్వవిద్యాలయంలో 2023 వ సంవత్సరం ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులు దాదాపు 240 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడం జరిగిందన్నారు. అడ్మిషన్ తీసుకునే ముందు కేవలం కోర్స్ కి సంబంధించిన పరీక్షలు మాత్రమే నిర్వహిస్తాం, ఇతర ఎటువంటి పరీక్షలు కానీ ఫీజులు కానీ ఉండవు అని విశ్వవిద్యాలయ యాజమాన్యం తెలియజేయడం జరిగింది. కానీ ఇంకో 4 నెలల వ్యవధిలో కోర్స్ పూర్తి కావస్తున్న తరుణంలో అర్ధాంతరంగా ఇతర పరీక్షలు రాయాలని, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మేము విధించిన పరీక్షలు రాయకపోతే, ఫెయిల్ చేస్తామని విశ్వవిద్యాలయ యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయంలో విశ్వవిద్యాలయ యాజమాన్యం మొండి వైఖరికి పోకుండా విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తెసుకోవాలని, అడ్మిషన్ తీసుకునే ముందు చెప్పిన మాట ప్రకారం పరీక్షలు నిర్వహించి, విద్యార్థులు విలువైన భవిష్యత్తు కాపాడాలని, వారికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేని యెడల విద్యార్థులను న్యాయం జరిగేంతవరకు వారికి అండగా ఉంటూ పోరాటాలు కొనసాగిస్తామని తెలియాజేయడం జరిగింది. ఈ ధర్నాలో బిఆర్ఎస్వి నాయకులు వందలాదిమంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ ఫలితాలలో మాంటిస్సోరి స్కూల్ విజయకేతనం




**వలిగొండ, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలోని స్థానిక మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల పదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో విజయకేతనం ఎగురవేశారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 100కు 100 శాతం ఫలితాలు సాధించారు. జమాల్ పురం తన్విక 569/600 మండల్ ఫస్ట్. కొత్తపల్లి మేఘన 563/600 మండల్ సెకండ్, గోగికార్ పూజిత 551/600 మార్కులు సాధించారు. కాగా వారిని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు థామస్ అబ్రహం, పాఠశాల డైరెక్టర్ కొండూరు బాలరాజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## స్టేట్ నాలుగో ర్యాంకు సాధించిన విద్యార్థిని కొక్కొండ శ్రీనిధి



**తూప్రాన్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం బుధవారం ప్రకటించిన 2024-25 పదవ తరగతి ఫలితాల్లో తూప్రాన్ శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొత్తం 600 మార్కులకు గాను 590 మార్కులతో కొక్కొండ శ్రీనిధి, తెలంగాణ రాష్ట్రంలో నాల్గవ స్థానం నిలిచి రికార్డు సృష్టించింది అంతేకాకుండా ఉమ్మడి జిల్లా టాపర్ గా నిలిచింది. 580/600, యం.సాత్విక్, 579/600, నిధాఖాన్, 577/600, వై.అక్షర, 576/600, పి.దీక్షిత 576/600, కె.వి.దియ, 573/600, డి.సమీక్ష, 573/600, జె. భార్గవి, మార్కులు సాధించారు. ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రంలో 100/100 మార్కులు ముగ్గురు విద్యార్థులు సాధించారు. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని కొంపల్లి జోన్ ఏజిఎం రమణ రావు, అర్.ఐ.చక్రి, జోనల్ అకడమిక్ కోఆర్డినేటర్ రవి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణరావు, డీన్ అశోక్ సి, ఐకాన్ ఇన్చార్జి రాజేష్, పదవ తరగతి ఇన్చార్జి శ్రీధర్ గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో గీత స్కూల్ ప్రభంజనం




**తూప్రాన్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాలలో తూప్రాన్ గీతా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. పి.నిషాంత్ 600 మార్కులకు గాను 588 మార్కులు సాధించగా, కె.చక్రవర్ధన్ 585 మార్కులతో రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. మరో 28 మంది విద్యార్థులు 550 కి పైగా మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, కె.నారాయణ గుప్త, ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకట కృష్ణారావు, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ ఉపాధ్యాయులు మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు.

## ఉగ్ర దాడిని నిరసిస్తూ హిందూ ఐక్యవేదిక నిరసన ర్యాలీ




**ఇల్లందు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ఈ రోజు ఇల్లందు పట్టణంలోని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో పెహల్గాంలో జరిగిన ముష్కర దాడికి నిరసనగా గవర్నమెంట్ హాస్పిటల్ సెంటర్ నుండి కొత్త బస్టాండ్ వరకు నిరసన రాలి నిర్వహించారు. ఈ ర్యాలీలో కుల సంఘ ల నాయకులు మాట్లాడుతూపెహల్గాంలోహిందువులపై అమానవీయంగా ఉగ్రవాదులను హతమారుస్తూ రాక్షసంగా వ్యవహరించడం హేయమని అన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా దేశం సమాయత్తం కావాలని. ఉగ్రవాదుల నరమేధంపై నిరసన వ్యక్తం చేస్తూ పలు కుల సంఘాల వారు,హిందూ మత పెద్దలు ఈ ర్యాలీలో పాల్గొని పాకిస్తాన్ కి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెహల్గాం మృతులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## నూతన జంటను ఆశీర్వదించిన బండ్రు శోభారాణి



**ఆలేరు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ఆలేరు మండల కేంద్రంలోని ఇమ్మిడి నరసింహారెడ్డి గార్డెన్స్ లో గాజుల విజయ నర్సయ్య గౌడ్ ఏకైక పుత్రుడు శ్రీకాంత్ గౌడ్ గోడెశల కవితా, నరసింహులు గౌడ్ ఏకైక పుత్రిక,శృతి వివాహ మహెూత్సవానికి హాజరై నూతన వధువులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలోమహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ కార్యదర్శి బుడగ పెంటయ్య గౌడ్ రాజపేట మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మూటకొండూరు బి ఆర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు, పిఎసిఎస్ డైరెక్టర్ బీసా కృష్ణంరాజు గౌడ్, ఉపేంద్ర చారి బబ్బురి రవీందర్ గౌడ్ కోటగిరి ఆంజనేయులు గౌడ్ పెద్ద, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల దశరథ ఐలి కృష్ణ కొంతం సిద్ధార్థ గాజుల ఆంజనేయులు యాదవ్ కోటగిరి మౌలి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పాక మహేందర్,గ్యాదపాక మధు తదితరులు పాల్గొన్నారు.




## ములుగులో ప్రజాసంఘాల బారీ ర్యాలీ

- కర్రెగుట్టలలో కేంద్ర బలగాలను వెనక్కి రప్పించాలి
- ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్, మాదాసి సురేష్
- ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని డిమాండ్

**ములుగు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** కర్రెగుట్టలలో మోహరించిన కేంద్ర ప్రభుత్వ పోలీసు బలగాలను వెనక్కి రప్పించి శాంతియుత వాతావరణం కల్పించాలని ప్రజాసంఘాల జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ హనుమకొండ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా దళిత, గిరిజన, ఆదివాసి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున వేలాది మందితో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విలువైన కనజ సంపదను సహజ వనరులను కార్పొరేట్లకు దోచిపెట్టడం కోసమే ఆపరేషన్ కాగలరు కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని వారు విమర్శించారు. తక్షణమే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు సోమ రామ్మూర్తి, సాయిని నరేందర్, వట్టం ఉపేందర్, బొట్ల బిక్షపతి, జై సింగ్ రాథోడ్, తెలంగాణ కొమురయ్య, కర్ణాటకపు వావిలాల లక్ష్మణ్, మోరే ఐలయ్య, అమ్ముల అశోక్, మాదాసు జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవినేని ఉమా కుమారుడి వివాహం

**వివాహ వేడుకకు కలిసి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి నారా లోకేశ్**





**అమరావతి, ఏప్రిల్ 30(నిఘా న్యూస్):** విజయవాడ శివారు ప్రాంతంలోని కంకిపాడు వద్ద మాజీ మంత్రి దేవినేని ఉమా కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు వేడుకకు హాజరయ్యారు. టీడీపీతో ఉన్న గత అనుభవంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలుగుదేశం నేతలందరితో కాసేపుపాటు ఆత్మీయంగా గడిపారు. ముఖ్యమంత్రి అయ్యాక తొలిసారి విజయవాడ చేరుకున్న రేవంత్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్యేలు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్, మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బి.సి. జనార్ధన్‌రెడ్డిలు ఘనస్వాగతం పలికారు. అంతేకాకుండా రేవంత్‌రెడ్డి, మంత్రి నారా లోకేశ్ ఈ వివాహ వేడుకకు కలిసి వచ్చారు. కాసేపు వీరు సరదాగా మాట్లాడుకున్నారు. అనంతరం వీరు వధూవరుల వద్దకు వెళ్లి వారిని ఆశీర్వదించారు. వీరితో పాటు మిగిలిన నేతలు సైతం నూతన వధూవరులైన నిహార్, సాయి నర్మదలను ఆశీర్వదించారు.

### ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే.. అప్పన్న చందనోత్సవంలో...

# భక్తుల దుర్మరణం




**తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి**

**తిరుపతి, ఏప్రిల్ 30(నిఘా న్యూస్):** సింహాద్రి అప్పన్న చాలానోత్సవంలో గోడ కూలి 8 మంది మరణిం చడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి అప్రకటనలో తెలిపారు. విశాఖలో సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో రూ.300 క్యూలైన్ వద్ద గోడ కూలిపోవడం వల్ల 8 మంది ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. తిరుపతి వైకుంఠ దర్శనం టికెట్ క్యూ లైన్ లలో తొక్కిసలాట ఘటన మరవక మునుపే మరో సంఘటన జరగడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. భద్రతా ఏర్పాట్లలో విఫలమైన బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. బాధిత కుటుంబాలకు తక్షణ పరిహారం ప్రకటించాలి. క్షతగాత్రులకు సరైన వైద్య సదుపాయాలు అందించాలి. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ తరపున ఎంపి మద్దెల గురుమూర్తి డిమాండ్ చేశారు.

## ఘనంగా భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు

**మహేశ్వరి అలంకరణలో భద్రకాళి**



**వరంగల్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** శ్రీ భద్రకాళీ దేవస్థానంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం మొదటి రోజు కార్యక్రమాలలో భాగంగా ధ్వజారోహణం జరిగింది. ధ్వజారోహణానికి ముందుగా చతుస్థానార్చన నిర్వహించిన అనంతరం భేరీపూజ జరిపి భేరీ తాడనం దేవతాహ్వానం ఆలయ అర్చకులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారిని పర్వత రాజకుమారి (మహేశ్వరి)గా అలంకరించి వృషభ వాహనం మీద, సాయంకాలం అమ్మవారిని మృగవాహినిగా అలంకరించి ఊరేగింపు జరిపారు. నాలుగు పాదాలు కలిగిన వృషభాన్ని ధర్మ స్వరూపంగా శాస్త్రాలు అభివర్ణించాయి. అట్టి వృషభ వాహనంపై పర్వత రాజకుమారిగా సేవింపబడుచున్న అమ్మవారిని దర్శించడం వల్ల ధర్మశ్రద్ధ కలుగుతుంది. వృషభ వాహనంపై మృగవాహనంపై సేవింపబడుచున్న అమ్మవారి దర్శనం వల్ల సాధకుడికి చంచలత్వం పోయి స్థిరమైన బుద్ధికలిగి సాధన సక్రమంగా కొనసాగుతుంది. కన్యలకు వివాహమై మంచి భర్త దొరుకుతాడని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. కార్యక్రమాలకు తెలంగాణా ముదిరాజ్ మహాసభ వారు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాలలో తెలంగాణా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డా.బండా ప్రకాష్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె అశోక్, డా. కృష్ణ, పర్ణిక, వరంగల్ మహానగర అధ్యక్షులు బయ్యస్వామి, ప్రధాన కార్యదర్శి పులి రజనీకాంత్ హనుమకొండ అధ్యక్షులు బండి సారంగపాణి, వరంగల్ అధ్యక్షులు పొన్నం మొగిలి, ముదిరాజ్ నాయకులు పిట్టల సత్యనారాయణ, చొప్పరి సోమయ్య, కార్పొరేటర్ చింతాకుల అనిల్, చింతాకుల సునీల్, రాజమొగిలి, సంపత్, ఉమేష్, మధు, కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి పిట్టల శ్రీలత, మాధవి, స్వాతి, అనురాధ తదితరులు పాల్గొన్నారు. గురువారం ఉదయం మకర వాహన సేవ, సాయంకాలం చంద్రప్రభ వాహన సేవలు జరిపిన పిమ్మట అమ్మవారి ఎదుర్కోలు. బుధవారం అక్షయ తృతీయ కూడా కావడంతో దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి నుండి తెలంగాణా రాష్ట్ర పద్మశాలి పురోహిత సంఘం అధ్యక్షులు రుద్ర పాండురంగ శాస్త్రి, రుద్ర శ్రీశైలం, చెన్న కేశవులు అమ్మవారి కళ్యాణం నిమిత్తం ప్రత్యేకంగా నేచిన పట్టు చీరను అమ్మవారికి సమర్పించారు.

## వాకర్స్ ఆధ్వర్యంలో మజ్జిగ మాసోత్సవం

**10లక్షలతో పార్కు అభివృద్ధి పనులు**
**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతి, ఏప్రిల్ 30(నిఘా న్యూస్):** ఎన్నికలకు ముందు ప్రచారంలో తాను ముందుగా ప్రకాశం మున్సిపల్ పార్కులో వాకర్స్‌తో కలిసి నడుస్తూ ప్రచారాన్ని మొదలు పెట్టానని, ఇది ఎప్పటికి తాను మరిచిపోలేనని, ఇక్కడ వాకర్స్ కావలసిన సదుపాయాలను కల్పించడం 10 లక్షల రూపాయల నిధులతో పనులు చేపడతామని తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు వెల్లడించారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలి అంటే ప్రతినిత్యం నడక తప్పనిసరిగా చేసుకోవాలని ఆయన సూచించారు. నెల రోజులుగా ప్రకాశం మున్సిపల్ పార్కులో వాకర్స్ అసోసియేషన్ తరపున వాకర్స్ సభ్యులకు వేసవితాపం దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ అంబలి వితరణ కార్యక్రమాలు. నెలరోజుల నుంచి దాతల సహాయంతో వాకర్స్ అసోసియేషన్ నాయకులు వితరణ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మజ్జిగ పంపిణి వితరణ నెలరోజులు పూర్తిచేసుకుని బుధవారం ముగింపు చేస్తున్న సందర్భంగా అతిథిగా తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ నాయకులు వాకర్స్ ఆరోగ్య శ్రేయస్సు కోసం మెడికల్ క్యాంపులు, ఉచిత రక్తపరీక్షలు లే కాకుండా వేసవి తాపాన్ని వాకర్స్ కు మజ్జిగ, అంబలి నెలరోజులుగా నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. అంతేకాక పార్క్ అభివృద్ధి కోసం ప్రభుత్వ నిధులతో పనులు చేపడతామన్నారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపినాథ్, కార్యదర్శి చంద్రకాంత్, కోశాధికారి గురునాథం, ఉపాధ్యక్షులు జగన్నాధం, దాసు, మునిరత్నం, బలరామిరెడ్డి, సుబ్బయ్య, రాజేశ్వరి, వెంకటరామి శెట్టి, కోలా లక్ష్మీపతి, ఎర్రమరెడ్డి, శంకరయ్య తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఉప్పల్ స్టేడియంలో అజహరుద్దీన్ పేరు తొలగించ వద్దు

**హెచ్ సి ఏను ఆదేశించిన హైకోర్టు**



**ఉప్పల్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నార్త్ స్టాండ్ నుంచి మహ్మద్ అజారుద్దీన్ పేరును తొలగించే ప్రక్రియను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొనసాగించ వద్దని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి పుల్లా కార్తీక్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ( హెచ్ సి ఏ )ని ఆదేశించారు. ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలోని నార్త్ స్టాండ్స్ కు ఉన్న అజహరుద్దీన్ పేరు తొలగించాలని గత వారం హెచ్సీఏ అంబుడ్స్మన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే, తన పేరును తొలగించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో అజహరుద్దీన్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అజహరుద్దీన్ పిటిషన్ పై విచారణ చేపట్టి, తాము తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హెచ్సీఏను హైకోర్టు ఆదేశించింది. రెండు దశాబ్దాల పాటుగా క్రికెటర్ గా భారత జట్టుకు సేవలందించానని అంబుడ్స్ మన్ ఆదేశాలపై స్టే ఇవ్వాలని ఆయన హైకోర్టును విజ్ఞప్తి చేయడంతో హైకోర్ట్ స్టే విధించింది. హెచ్సీఏ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, అజారుద్దీన్ హెచ్సీఏ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు స్టాండ్ కు అతని పేరు పెట్టాలనే నిర్ణయం తీసుకున్నారని, ఇది స్వప్రయోజనాల కోసమే ఇలా చేశారని అన్నారు. ఎటువంటి మధ్యంతర ఉపశమనం ఇవ్వవద్దని కోరారు. ఇరు వైపుల వాదనలను సమీక్షించిన హైకోర్ట్, తదుపరి విచారణ తేదీ వరకు అజారుద్దీన్ పేరు తొలగింపునకు సంబంధించి ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని జస్టిస్ కార్తీక్ హెచ్ సిఏ ను ఆదేశించింది.

## ప్రీమియర్ ఎక్స్ ప్లూజివ్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం

**బాధిత కుటుంబాలను ఆదుకుంటాం**
**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**ఆలేరు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** మోట కొండూరు మండల కేంద్రంలోని కాటేపల్లి గ్రామంలో ఉన్న ప్రీమియర్ లిగ్ఎక్స్ప్లూజివ్, కంపెనీలో మంగళవారం సాయంత్రం భారీ పేలుళ్లు సంభవించిన వివరాలు అడిగి తెలుసుకున్న,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంఘటన స్థలాన్ని చేరుకొని పేలుడు సంభవించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబాలను ఓదార్చారు. సంఘటన జరగటం బాధాకరమన్నారు. ఇది కేవలం యాజమాన్యం నిర్లక్ష్యం అని కార్మికుల ప్రాణాలు గాలికి వదిలేసి ఎలాంటి భద్రత చర్యలు తీసుకోకుండా పనులు చేయించడం బాధాకరమైన కంపెనీలో మ్యాన్ పవర్ నియమ నిబంధనలు పాటించాలని కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లతో మాట్లాడారు. మిగిలిన వ్యక్తులు మృతదేహాలు కూలిపోయిన గోడల కింద ఉండిపోవడం జరిగిందని, రేపు వాటిని తొలగించి కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి బాధ్యత కుటుంబాలకు న్యాయం చేస్తామని అన్నారు. మరొకచోట ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. ఏది ఏమైనా కంపెనీ యాజమాన్యం ఎప్పటికప్పుడు చూసుకోవాలని సేఫ్టీ విధానం పాటించాలని బీర్ల ఐలయ్య అన్నారు.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్ కు బస్సుల సంఖ్యను పెంచండి

**450 కోట్లతో ప్రారంభించిన టెర్మినల్**
**కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం**
**ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్**



**చర్లపల్లి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అనుమతులు పొంది శంకుస్థాపన జరిగిన చర్లపల్లి రైల్వే టెర్మినలను 450 కోట్లతో నిర్మించి భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించారు. రైల్వే స్టేషన్ ప్రారంభించి మూడు నెలలు పూర్తి అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, జిహెచ్ఎంసి, ఆర్టీసీ కనీసం వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయకుండా, బస్సుల సంఖ్య పెంచకుండా, ఇతర డిపోల నుంచి బస్సులు నడపకుండా, స్టేషన్‌కు దారి అని, సైన్ బోర్డులు కూడా పెట్టకుండా, రైల్వే ప్రయాణికులకు పలు ఇబ్బందులు కలిగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో చర్లపల్లిలో భారీ ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు రైల్వే టర్మినల్ సలహా మండలి సభ్యులు డివిజన్ అధ్యక్షులు, వివిధ మోర్చాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# అద్దెకు ఇచ్చిన డబుల్ ఇండ్లు

- లబ్ధిదారులకు నోటీసులు జారీ చేసిన రెవెన్యూ శాఖ
- 1,726 మంది లబ్ధిదారులు ఇండ్లలో ఉండడం లేదని నిర్ధారణ
- ఏడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశం



**అంబర్‌పేట, ఏప్రిల్ 30(నిఘా న్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. గత ప్రభుత్వం కేటాయించిన ఇండ్లలో లబ్దిదారులు నివాసముంటున్నారాలేదా అనే విషయమై అధికారులు ఈ నోటీసులను ఇస్తున్నారు. తామిచ్చిన నోటీసులకు ఏడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని లబ్దిదారులకు అధికారులు సూచిస్తున్నారు. బుధవారం అంబర్ పేట మండల పరిధిలో కొంతమంది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు అధికారులు నోటీసులను ఇచ్చారు. అంబర్ పేట మండల కార్యాలయం పరిధిలో నివాసముంటున్న వారిలో చాలా మందికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ లు వచ్చాయి. రంగారెడ్డి జిల్లా పరిధిలోని ప్రతాపసింగారం, రాంపల్లి తదితర ప్రాంతాలలో అంబర్ పేట మండలానికి చెందిన లబ్దిదారులకు అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారు. అయితే కేటాయించిన ఇండ్లల్లో లబ్దిదారులు నిజంగా నివాసముంటున్నారా లేదా అనే విషయమై ఇటీవల జీహెచ్ఎంసీ అంబర్ పేట సర్కిల్ అధికారులు ప్రతాపసింగారం, రాంపల్లికి వెళ్లి క్షేత్రస్థాయిలో సర్వే చేశారు. ఆ సర్వే రిపోర్టును జిహెచ్ఎంసి రెవెన్యూ అధికారులకు ఇచ్చింది. అందులో కొందరు అక్కడ నివాసం ఉండడం లేదని, మరికొందరు తమ ఇండ్లను ఇతరులకు అద్దెకిచ్చారని గుర్తించిన అధికారులు సదర్ లబ్ధిదారులకు నోటీసులు జారీ చేస్తున్నారు. అంబర్ పేట మండల పరిధిలో మొత్తం 1726 మంది లబ్ధిదారులకు అధికారులు నోటీసులు ఇస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా తమకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసముండటానికి కావాల్సిన సదుపాయాలు ప్రస్తుత ప్రభుత్వం కల్పించడం లేదని లబ్ధిదారులు వాపోయారు. సౌకర్యాలు లేకపోతే తాము ఆ ఇండ్లలో ఎలా నివాసం ఉంటామని వారు ప్రశ్నిస్తున్నారు. పైగా పై నుంచి అధికారులు తమకు నోటీసులు ఇస్తూ వేధిస్తున్నారని లబ్ధిదారులు మండిపడుతున్నారు.




Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com